## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక :101 శుక్రవారం, నవంబర్ 8, 2024 ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2


# ఎస్సీ వర్గీకరణపై కమిషన్



కొత్త సెన్సస్ ప్రకారం అమలు చేస్తాం.. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం తర్వాత మరోసారి చర్చించి తుది నిర్ణయం.. జనాభా దామాషాన జిల్లా యూనిట్‌గా అమలు

ఎన్నికల మేనిఫెస్టోలోనూ అదే చెప్పాం.. దళిత వర్గం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

దళిత ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు భేటీ.. హాస్టళ్లు, గురుకులాల్లో వసతులపై హామీ

ఎస్సీలను ఏ, బీ, సీ కేటగిరీలుగా మాత్రమే వర్గీకరించాలని ఎమ్మెల్యేల వినతి

అమరావతి, నవంబరు 7 : ఎస్సీ వర్గీకరణ అమలుపై కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. ఇతర రాష్ట్రాల్లో వర్గీకరణ అమలవుతున్న తీరుపై అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని కమిషన్‌ను కోరతామని చెప్పారు. గురువారం వెలగపూడి సచివాలయంలో 23 మంది దళిత ఎమ్మెల్యేలతో ఆయన సమావేశమయ్యారు. వర్గీకరణను అమలు చేయడం ద్వారా దళితుల్లోని ఉప కులాల వారందరికీ సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. జనాభా దామాషా ప్రకారం జిల్లా ఒక యూనిట్‌గా వర్గీకరణ అమలు చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో వర్గీకరణను అమలు చేశామని, తర్వాత న్యాయ సమస్యలతో అది నిలిచిపోయిందని గుర్తుచేశారు. టీడీపీ మొదటినుంచీ దళితులకు అండగా ఉందన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ ద్వారా అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలను రూపుమాపామని తెలిపారు. 2014 తర్వాత జీవో 25 ద్వారా దళితులకు జనాభా దామాషా ప్రకారం నిధులు ఖర్చు చేశామని అన్నారు. ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పుతో వర్గీకరణపై స్పష్టత వచ్చిందని, దీనికి అవసరమైన కార్యాచరణ అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ జగన్ పాలనలో దళిత జాతి తీవ్ర అణచివేతకు, వివక్షకు గురైందని... గత ప్రభుత్వ దళిత వ్యతిరేక విధానాలతో తమ వర్గ ప్రజల

(మిగతా 2వ పేజీలో)

విద్య, ఉద్యోగ, నైపుణ్యాభివృద్ధితో పాటు వ్యాపార అవకాశాలు కల్పించడం ద్వారా దళితుల సమగ్రాభివృద్ధి సాధ్యం. దీనికోసం ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయాల్సి ఉంది. పీ4 విధానం ద్వారా ఎస్సీలను ఆర్థికంగా పైకి తీసుకొచ్చే పథకాలు అమలు చేయడంతో పాటు వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి చర్యలు చేపడతాం.
- చంద్రబాబు

# జైలుకెళ్లేందుకు నేను సిద్ధం



అక్కడ యోగా.. బయటకొచ్చి పాదయాత్ర చేస్తా

ఫార్ములా-ఈలో ఎలాంటి తప్పూ చేయలేదు

విచారణకు గవర్నర్ అనుమతిస్తే స్వాగతిస్తా

## చంద్రబాబు కలను మేం నెరవేర్చాం.. రేసు రద్దు చేసిన రేవంత్‌పైనే కేసు పెట్టాలి:కేటీఆర్

హైదరాబాద్, నవంబరు 7 : ఫార్ములా–ఈ కారు రేసులకు సంబంధించి నిధుల విడుదలలో ఏ తప్పూ జరగలేదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అయినా తనను జైల్లో పెట్టి సీఎం రేవంత్‌పైశాచికానందం పొందాలనుకుంటే అందుకు సిద్ధమని ప్రకటించారు. గురువారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. "జైల్లో ఉంటే ఏమవుతుంది? అక్కడ యోగా చేసి బయటకు వస్తా. తర్వాత పాదయాత్ర చేపడతా" అన్నారు. హైదరాబాద్‌లో ఫార్ములా–1 రేస్ కోసం 2003లోనే అప్పటి సీఎం చంద్రబాబు ప్రయత్నించారని గుర్తు చేశారు. సంస్థ సీఈఓను కూడా కలిశారని చెప్పారు. గోపన్‌పల్లి దగ్గర భూమి సైతం కేటాయించారని ప్రస్తావించారు. తాము అధికారంలోకి వచ్చాక ఫార్ములా వన్ రేసింగ్ కోసం ప్రయత్నించానని, సాధ్యపడలేదని చెప్పారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించినట్లుగా ఉంటుందని కష్టపడి ఫార్ములా–ఈ రేసింగ్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. 2024లో మరోసారి ఇదే ఈవెంట్ నిర్వహించడానికి ఫార్ములా–ఈ నిర్వహణ సంస్థ, జీహెచ్ఎంసీ, గ్రీన్‌కోల మధ్య త్రైపాక్షిక ఒప్పందం జరిగిందని వివరించారు. గ్రీన్‌కో సంస్థ మధ్యలో తప్పుకోవడంతో కార్యక్రమం నిలిచి పోకూడదనే ఉద్దేశంతో హెచ్ఎండీఏ ద్వారా అడ్వాన్సు చెల్లించి, తర్వాత స్పాన్సర్లను వెతుక్కుందామని కార్యదర్శికి తానే చెప్పానన్నారు. దీనికి సంబంధించి రూ.55 కోట్లు అడ్వాన్సు కట్టేందుకు అరవింద్ కుమార్ ఫైలు పంపితే పురపాలక మంత్రిగా సంతకం చేశానని వెల్లడించారు. కాంగ్రెస్

(మిగతా 2వ పేజీలో)



## త్వరలో ఆటమ్ బాంబ్ పేలబోతుంది

::: మంత్రి పొంగులేటి




# నేడు సీఎం రేవంత్ మూసీ పునరుజ్జీవ యాత్ర

హెలికాప్టర్ ద్వారా యాదాద్రి చేరుకోనున్న సీఎం

లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకోనున్న రేవంత్ రెడ్డి

సంగెం నుంచి భీమలింగం వరకు సంకల్ప యాత్ర చేయనున్న సీఎం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్రను చేపట్టనున్నారు. రేపు ఉదయం 9 గంటలకు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా యాదాద్రి చేరుకుంటారు. రేపు (నవంబరు 8) తన పుట్టినరోజు సందర్భంగా యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుంటారు. ఆ తర్వాత ఆలయ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. సమీక్ష అనంతరం సంగెం నుంచి మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్రను చేపడతారు. సంగెం నుంచి భీమలింగం వరకు దాదాపు రెండున్నర కిలోమీటర్లు పాదయాత్ర చేస్తారు. పాదయాత్రలో భాగంగా మూసీ పునరుజ్జీవ సంకల్ప రథంపై నుంచి సీఎం ప్రసంగిస్తారు.



# సోషల్ సైకోలపై ఏంచేద్దాం?

సోషల్ సైకోలపై ఏంచేద్దాం?

సోషల్ పోస్టుల కట్టడిపై బాబు, పవన్ చర్చ

కలిసి భోజనం.. గంటపాటు సంభాషణ

మహిళలపై పోస్టులు పెడితే.. సప్తసముద్రాల ఆవల ఉన్నా వదలం ప్రత్యేక చట్టం తెస్తాం..

నేరస్థులు భయపడిచచ్చేలా చేస్తాం: హోంమంత్రి అనిత

అమరావతి, నవంబరు 7 : రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఎంతో నమ్మకం పెట్టుకున్నారని, వారి నమ్మకం వమ్ముకాకుండా పలుపాలసీలు తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నిర్ణయించారు. గురువారం సచివాలయంలో మధ్యాహ్నం ఒక గంటపాటు పలు అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. మధ్యాహ్నం ఇద్దరు కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ పలు సూచనలు చేయగా, సీఎం ఆసక్తిగా విన్నారు. ఇటీవలి సోషల్ మీడియా అశ్లీల పోస్టుల వ్యవహారం మరోసారి వారి మధ్య చర్చకు వచ్చినట్లు సమాచారం. దీనిపై ఏం చేయదలుచుకున్నారని పవన్ అడగగా, ఎలా చేస్తే సోషల్ మీడియాలో ఆగడాలను అరికట్టగలమో సూచనలు

(మిగతా 2వ పేజీలో)



## త్వరలో ఉగ్రవాద వ్యతిరేక విధానం

ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి పటిష్టమైన వ్యూహం
కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడి

# శ్రీశైలం, సాగర్‌ను ఖాళీ చేస్తారా?

## ఏపీ, తెలంగాణపై కృష్ణా బోర్డు ఆగ్రహం

జల విద్యుత్ ఉత్పత్తితో రిజర్వాయర్లను.. ఖాళీ చేస్తున్న 2 రాష్ట్రాలు

విద్యుదుత్పత్తిపై ఆర్ఎంసీ సమావేశం నిర్వహించాలని బోర్డు నిర్ణయం

ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తితో నేటి సమావేశం వాయిదా



అమరావతి: శ్రీశైలం, నాగార్జున సాగర్‌లో విద్యుదుత్పత్తిని నిలిపేసి, జలాలను సంరక్షించాలన్న తమ ఆదేశాలను ఏపీ తెలంగాణ రాష్ట్రాలు ఉల్లంఘించడంపై కృష్ణా బోర్డు ఆగ్రహం వ్యక్తం చేసింది. రెండు రాష్ట్రాలపై చర్యలకు ఉపక్రమించింది. ఉమ్మడి ప్రాజెక్టుల్లో పోటీ పడి విద్యుదుత్పత్తి చేస్తూ జలాశయాలను ఖాళీ చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. రెండు రాష్ట్రాల నీటి పారుదల అధికారులతో మళ్లీ రిజర్వాయర్ నిర్వహణ కమిటీ (ఆర్ఎంసీ) సమావేశం నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్ ద్వారా శుక్రవారం ఈ సమావేశం నిర్వహిస్తామని బోర్డు సభ్యులు ఆర్ఎన్ శంఖ్వా ఇరు రాష్ట్రాలకు లేఖ రాయగా.. ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తితో వాయిదా వేశారు. ఈ నెల 25 తర్వాత సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.

### ఏడాది తర్వాత ఆర్ఎంసీ సమావేశం

శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాల్లో నీటి నిల్వలపై సరైన పర్యవేక్షణ,

(మిగతా 2వ పేజీలో)

# ఎస్సీ వర్గీకరణపై కమిషన్

జీవన ప్రమాణాలు తీవ్రంగా పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత కౌలు రైతులకు ప్రభుత్వ ప్రయోజనాలు, పథకాలు అందేలా చూడాలని కోరారు. కాగా, సీఎంతో సమావేశానికి ముందు దళిత ఎమ్మెల్యేలు భేటీ అయి దళితుల సమస్యలపై చర్చించారు. మాల, మాదిగ వర్గానికి చెందిన ఎమ్మెల్యేలందరూ వాటిని కలసికట్టుగా సీఎంకు వివరించారు. జనాభా ప్రాతిపదికన ఎస్సీ రిజర్వేషన్లు చేపడతామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చారని, దీన్ని జిల్లాస్థాయిలో వర్తింపజేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణను ఏ, బీ, సీ, డీ కేటగిరీలుగా కాకుండా ఏ, బీ, సీగా (మాదిగ, ఇతర/ మాల, ఇతర/ రెల్లి, ఇతర)గా వర్గీకరించాలి. ఎస్సీ జనాభా పెరుగుతున్న నేపథ్యంలో రిజర్వేషన్లు 16 శాతం నుంచి 18 శాతానికి పెంచాలి. వర్గీకరణ అమలుకు ఒక కమిటీని గానీ కమిషన్‌ను గానీ నియమించాలి. అధ్యయనం అనంతరం నిర్దిష్ట కాలపరిమితి లోపు నివేదిక ఇచ్చేలా నిర్ణయం తీసుకోవాలి. ఈలోగా గత ప్రభుత్వ నిర్వాకంతో దారుణంగా తయారైన ఎస్సీ హాస్టళ్లు, గురుకులలో సమస్యలపై దృష్టి పెట్టాలి అని ఎమ్మెల్యేలు సీఎంకు విన్నవించారు.

**మూడు కేటగిరీలు చాలు: దళిత ఎమ్మెల్యేలు**

ఎస్సీ వర్గీకరణలో డీ–కేటగిరీ వద్దని సీఎంకు విజ్ఞప్తి చేసినట్లు దళిత ఎమ్మెల్యేలు చెప్పారు. మాల, మాదిగ ఉప కులాలను బీ, సీ–కేటగిరీల్లో చేర్చాలని కోరినట్లు తెలిపారు. ఏ–కేటగిరీలో రెల్లి, బీ–కేటగిరీలో మాదిగ, అనుబంధ కులాలు, సీ–కేటగిరీలో మాల, అనుబంధ కులాలు ఉంటాయని, ఈ మూడూ చాలని చెప్పామని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వివరించారు. వర్గీకరణ కోసం ఎంఆర్‌పీఎస్ తరపున 20 ఏళ్లుగా పోరాటం చేశానని, తన కల ఇప్పటికి సాకారమైందని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు అన్నారు. దళితులందరికీ ఈ రోజు శుభదినమని, జనాభా ప్రాతిపదికన వర్గీకరణ చేపడతామని సీఎం చంద్రబాబు చెప్పారని వర్ల కుమార్‌రాజా




పేర్కొన్నారు. దళితుల అభివృద్ధిపై చంద్రబాబు హామీ ఇచ్చారని మద్దిపాటి వెంకటరాజు తెలిపారు.

**సీఎం హామీలు ఇవీ...**

ఈ నెల 11న అసెంబ్లీ సమావేశాల ప్రారంభం తర్వాత వర్గీకరణ అమలు కోసం కమిషన్ ఏర్పాటు చేసే విషయంపై మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుంటాం. కొత్త సెన్సస్ ప్రకారం వర్గీకరణ అమలు చేస్తామని మేనిఫెస్టోలో చెప్పిందే చేస్తాం. పీ4 విధానం ద్వారా ఎస్సీలను ఆర్థికంగా పైకి తీసుకొచ్చే పథకాలు అమలు చేయడంతో పాటు ఎస్సీలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి చర్యలు చేపడతాం. గురుకులాలు, హాస్టళ్లలో ఖాళీ పోస్టులు భర్తీ చేయడంతో పాటు ప్రాథమిక వసతులు కల్పిస్తాం. వాటిలో ప్రాంతాల వారీగా డైట్ ఏర్పాటు చేసి, ఆ మేరకు నిధులు అందిస్తాం.

## శ్రీశైలం, సాగర్‌ను ఖాళీ చేస్తారా?

జల విద్యుత్ కేంద్రాల నిర్వహణకు మార్గదర్శకాలను ఖరారు చేయడం ఆర్‌ఎంసీ ప్రధాన ఉద్దేశం. శ్రీశైలం, సాగర్ నిర్వహణకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) రూపొందించిన ముసాయిదా నిబంధనలను పరిశీలించి, అవసరమైన సవరణలతో తుదిరూపు ఇవ్వడం, జలాశయాలన్నీ నిండిన తర్వాత రెండు రాష్ట్రాలు జరిపే మిగులు జలాల వినియోగాన్ని లెక్కల్లోకి తీసుకోకుండా మినహాయింపు కల్పించడంపైనా చర్చించి నిర్ణయం తీసుకోవాలని కూడా కృష్ణా బోర్డు ఆర్‌ఎంసీని కోరింది. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఆర్‌ఎంసీ పలు దఫాలుగా సుదీర్ఘ చర్చలు జరిపినా ఏకాభిప్రాయం కుదరలేదు. మళ్లీ ఏడాదికి పైగా విరామం తర్వాత కృష్ణా బోర్డు ఆర్‌ఎంసీ సమావేశాన్ని తలపెట్టడం గమనార్హం. కృష్ణా బోర్డు 19వ సర్వ సభ్య సమావేశం ఈ నెల 21న ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని జలసౌధలో జరగనుంది. బోర్డు చైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో జరిగే ఈ సమావేశంలో ఏపీ జలవనరుల శాఖ కార్యదర్శి జి.సాయిప్రసాద్, ఈఎన్‌సీ ఎం.వెంకటేశ్వర రావు, తెలంగాణ నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్‌సీ జి.అనిల్ కుమార్ తదితరులు పాల్గొననున్నారు. ఏపీ, తెలంగాణ మధ్య తాత్కాలిక కృష్ణా జలాల సర్దుబాటుతో పాటు ఇతర అంశాలపై చర్చించనున్నారు.



# ట్రంప్‌కు 50.8 శాతం, హారిస్‌కు 47.5 శాతం

### ట్రంప్‌కు 295, హారిస్‌కు 226 ఎలక్టోరల్ ఓట్లు
### 2 రాష్ట్రాల్లో తేలాల్సి ఉన్న ఫలితం
### వాటిలోని 17 ఎలక్టోరల్ ఓట్లూ ట్రంప్‌కే!





వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజేతగా నిలిచిన రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ తన మెజారిటీని మరింతగా పెంచుకునే దిశగా సాగుతున్నారు. విజయానికి 270 ఎలక్టోరల్ ఓట్లు అవసరం కాగా ఆయనకు ఇప్పటికే 295 ఓట్లు సాధించారు. ఆయన ప్రత్యర్థి, డెమొక్రాట్ అభ్యర్థి కమలా హారిస్ 226 ఓట్లు సాధించారు. మొత్తం 50 రాష్ట్రాల్లోనూ ఇంకా కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతూనే ఉన్నా 48 రాష్ట్రాల్లో ఇప్పటికే ఫలితం తేలింది. అరిజోనా, నెవడాల్లో మాత్రమే తేలాల్సి ఉంది. ఆ రెండు రాష్ట్రాల్లో కూడా ట్రంపే ఆధిక్యంలో కొనసాగుతున్నారు. వాటిలోని 17 ఎలక్టోరల్ ఓట్లు కూడా ఆయన ఖాతాలోనే పడితే ఆయన మొత్తం 312 ఓట్లు సాధిస్తారు. ఇది 2016లో తొలిసారి అధ్యక్షునిగా నెగ్గినప్పుడు సాధించిన ఓట్ల కంటే (304) అధికం. ట్రంప్‌కు ఇప్పటిదాకా 50.8 శాతం, హారిస్‌కు 47.5 శాతం ఓట్లొచ్చాయి. ఆయన 7,27,34,149 ఓట్లు, హారిస్ 6,80,49,758 ఓట్లు సాధించారు.

**కాంగ్రెస్‌లో...**

అధ్యక్షునితో పాటు కాంగ్రెస్‌కు కూడా ఎన్నికలు జరిగాయి. సెనేట్‌లోని 100 స్థానాల్లో 34 సీట్లకు, ప్రతినిధుల సభలోని మొత్తం 435 స్థానాలకు పోలింగ్ జరిగింది. వీటితో పాటు 11 రాష్ట్రాల గవర్నర్ పదవులకు, పలు రాష్ట్రాల అసెంబ్లీలకు, స్థానిక సంస్థలకు కూడా ఎన్నికలు జరిగాయి. బిల్లుల ఆమోదంలో అత్యంత కీలక పాత్ర పోషించే సెనేట్‌లో నాలుగేళ్ల అనంతరం రిపబ్లికన్లు మెజారిటీ సాధించారు. ఇప్పటిదాకా వెల్లడైన ఫలితాల్లో వారి స్థానాల సంఖ్య మెజారిటీ మార్కును దాటి 52కు చేరింది. డెమొక్రాట్లకు 45 స్థానాలకు పరిమితమయ్యారు. డెమొక్రాట్లు ఇప్పటికే 3 సీట్లను రిపబ్లికన్లకు కోల్పోయారు. ప్రతినిధుల సభలో కూడా రిపబ్లికన్ల హవాయే సాగుతోంది. మెజారిటీకి 218 సీట్లు కావాల్సి ఉండగా వారికిప్పటికే 206 సీట్లు దక్కాయి. డెమొక్రాట్లు 192 సీట్లే గెలుచుకున్నారు. వారిప్పటికే 4 సీట్లను రిపబ్లికన్లకు కోల్పోయారు. మరో 37 స్థానాల్లో ఫలితాలు రావాల్సి ఉంది.

# పల్లెల్లో ఇళ్లలోనే లింగనిర్ధారణ పరీక్షలు

## మొబైల్ స్కానింగ్ మెషిన్లతో చేస్తున్న ముఠా.. ప్రేక్షక పాత్రలో వైద్యారోగ్యశాఖ

‘మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రానికి చెందిన దంపతులు ఖమ్మంలోని ఓ ఆస్పత్రిలో మొదటగా లింగనిర్ధారణ పరీక్షలు చేసేవారు. ఆపై కురవిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. అప్పటికే ఆ ఆస్పత్రి యజమానిపై లింగనిర్ధారణ, ఆబార్షన్లు చేస్తున్నారని కేసు నమోదైంది. అయితే ఆస్పత్రి యజమాని, ఆ దంపతులు కలిసి ల్యాప్‌టాప్ సైజులో ఉన్న స్కానింగ్ మెషిన్ కొనుగోలు చేశారు. టెక్నికల్ పరిజ్ఞానం తెలిసిన ఖమ్మం పట్టణానికి చెందిన ఆర్‌ఎంపీతో కలిసి గిరిజన తండాలు, పల్లెల్లో స్కానింగ్ చేయడం, ఆడపిల్ల అని తేలితే అక్కడే అబార్షన్లు చేసి ఒక్కొక్కరి నుంచి రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు వసూళ్లు చేశారు. ఈ విషయం పసిగట్టిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి పట్టుకున్నారు. మొబైల్ స్కానింగ్, అబార్షన్ వ్యవహారాన్ని బట్టబయలు చేసి సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి కురవి పోలీసులకు అప్పగించారు’ కామారెడ్డి జిల్లా రాజంపేటకు చెందిన ఒక ముఠా స్కానింగ్ మెషిన్‌ను ఓ గర్భిణి ఇంటికి తీసుకెళ్లి పరీక్షలు చేస్తుండగా ఇటీవల టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. ఆ కేసులో నలుగురిని అరెస్టు చేశారు. వీరు కొంత కాలంగా మొబైల్ స్కానింగ్ యూనిట్‌ను నిర్వహిస్తున్నారు. ఎన్ని పరీక్షలు, నిర్ధారణలు చేశారన్న విషయంపై విచారణ కొనసాగుతోంది. మహబూబాబాద్: ఇప్పటి వరకు కడుపులో ఉన్న బిడ్డ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు ప్రత్యేకంగా స్కానింగ్ సెంటర్‌కు వెళ్లి.. నిబంధనల మేరకు పరీక్షలు చేయించుకునేవారు. కానీ ఇప్పుడు కొనిచోట్ల పరిస్థితులు వేరుగా ఉన్నాయి. కొత్తగా వచ్చిన మొబైల్ స్కానింగ్ మెషిన్లు.. అదీ కూడా ల్యాప్‌టాప్ అంత సైజులో ఉన్నవి మార్కెట్‌లోకి రావడంతో అక్రమార్కుల పని సులువైంది. నాలుగైదు కేసులు ఉంటే.. లేదా చుట్టూ పక్కల తండాల్లోని గర్భిణులను ఒకచోటకు రమ్మని చెబుతున్నారు. బ్యాగుల్లో మెషిన్లు పెట్టుకెళ్లి అక్కడే పరీక్షలు చేసి ఆడ, మగ శిశువు అని నిర్ధారిస్తున్నారు. పరీక్షలకు ఒక్కొక్కరి నుంచి రూ.5వేలకు పైగా తీసుకుంటున్నట్టు సమాచారం. పరీక్ష తర్వాత మగశిశువు అయితే ఆ గర్భిణిని ఇంటికి పంపించడం.. ఆడశిశువు అయితే అక్కడే అబార్షన్లు కూడా చేస్తున్నట్టు తెలిసింది. ఇలా చేయడంతో పలువురు మహిళలు ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లడం, పెద్ద ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకొని బతికి బయటపడిన సంఘటనలు ఉన్నాయని గిరిజనులు చెబుతున్నారు. మొబైల్ స్కానింగ్ పరికరాలతో లింగనిర్ధారణ చేసి ఆడశిశువును చంపేస్తున్న సంఘటనలు



ఇటీవల కాలంలో వెలుగులోకి వస్తున్నాయి. మహబూబాబాద్ జిల్లాలోని కురవి మండలంలో మొబైల్ స్కానింగ్‌తో లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తుంటే పట్టుకున్నారు. కామారెడ్డి జిల్లా రాజంపేట మండల కేంద్రంలో బీడీ ఖారా?నా ముసుగులో లింగనిర్ధారణ పరీక్షలు చేస్తూ పట్టుపడ్డారు. ములుగు జిల్లా మంగపేట మండలంలో, సిద్దిపేట జిల్లా అక్కన్నపేట, ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో గర్భవిచ్ఛిత్తి కేసులు బయటపడ్డాయి. అబార్షన్ సమయంలో మహిళలు చనిపోవడం, లేదా ప్రాణాపాయస్థితికి వస్తే కానీ బయటకు రావడం లేదు.

## జైలుకెళ్లేందుకు నేను సిద్ధం

అధికారం చేపట్టాక సీఎం రేవంత్‌రెడ్డి ఫార్ములా–ఈ ఈవెంట్‌ను రద్దు చేసిందని, దాంతో అడ్వాన్సుగా ఇచ్చిన రూ.55 కోట్లు బూడిదలో పోసిన పన్నీరు అయ్యిందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. తొలుత చేపట్టిన ఫార్ములా–ఈ రేసుతో హైదరాబాద్‌కు ప్రపంచఖ్యాతి లభించిందని చెప్పారు. రాష్ట్రంలో ఈ–కార్ల తయారీ పరిశ్రమలు పెట్టుబడి వచ్చేందుకు మార్గం సుగమమైందన్నారు. తాము చంద్రబాబు కలను సాకారం చేస్తే రేవంత్‌రెడ్డి మాత్రం తన గురువు ఆశయానికి గండికొట్టారని విమర్శించారు. రేవంత్ తప్పుచేసి తనను దోషిగా నిలబెట్టేయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఫార్ములా–ఈ వ్యవహారంలో ఎలాంటి తప్పూ జరగలేదని, హెచ్‌ఎండీఏకు స్వయం ప్రతిపత్తి ఉంటుంది కాబట్టి కేబినెట్‌లో ప్రతిపాదించకుండానే నిధులు వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. హెచ్‌ఎండీఏ సంస్థ ఛైర్మన్‌గా అప్పటి సీఎం కేసీఆర్, వైస్ ఛైర్మన్‌గా తాను ప్రతిపాదించి.. ఆ సంస్థ కార్యదర్శి, హెచ్‌ఎండీఏ కమిషనర్‌గా ఉన్న అరవింద్ కుమార్ ద్వారా ఆ నిధులను అడ్వాన్సుగా చెల్లించినట్లు కేటీఆర్ వివరించారు. తనపై కేసు పెట్టినా, న్యాయస్థానం ముందుకు తీసుకెళ్లినా జరిగిన వాస్తవాన్ని వెల్లడిస్తానని, ఇందులో తనకు వచ్చిందేమీ లేదని వ్యాఖ్యానించారు. ఈ అంశంలో గవర్నర్ తన విచక్షణాధికారంతో తనపై విచారణకు అనుమతిస్తే స్వాగతిస్తానన్నారు. ఏసీబీ నుంచి ఎలాంటి నోటీసూ రాలేదని, ఉచ్చు బిగుస్తోంది... కేసు అంటూ మీడియాలో మాత్రమే హడావిడి నడుస్తోందని వ్యాఖ్యానించారు.

**బీఆర్‌ఎస్‌ను దెబ్బ తీయాలని**

రాష్ట్రంలో బీఆర్ఎసను ఖతం చేయాలని కాంగ్రెస్,. బీజేపీలు కుట్ర పన్నుతున్నాయని కేటీఆర్ ఆరోపించారు రెండు పార్టీల కుమ్మక్కు వ్యవహారం రాజ్‌భవన్ భేటీ ద్వారా బయటపడిందన్నారు. గవర్నర్ ద్వారా తనను ఇబ్బంది పెట్టే యత్నం చేస్తున్నారని, రేవంత్ ఉడత ఊపులకు తాను భయపడేది లేదని చెప్పారు. “హైదరాబాద్ ఇమేజ్‌ను పెంచినందుకు నాపై కేసుపెడతావా? విశ్వనగరం బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బ తీస్తున్నావు. ఇష్టం వచ్చిన కేసు పెట్టుకో. టార్గెట్ కేటీఆర్ అని కాకుండా ప్రజా సమస్యల పరిష్కారాన్ని టార్గెట్‌గా చేసుకొని పనిచేస్తే మంచిది” అన్నారు. రేసును రద్దు చేసినందుకు రేవంత్‌రెడ్డి, సంబంధిత శాఖలపై కేసు పెట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.



## త్వరలో ఆటమ్ బాంబ్ పేలబోతుంది: మంత్రి పొంగులేటి

వరంగల్: నాటు బాంబు.. లక్ష్మిబాంబు కాదు.. త్వరలో ఆటమ్ బాంబ్ పేలబోతుందంటూ మరోసారి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం వర్ధన్నపేట సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తప్పు చేసిన వారిని చట్టం వదిలిపెట్టదన్నారు. తప్పు చేయకపోతే ఉలికిపాటు ఎందుకు?. రూ.55 కోట్లు ఎక్కడికి వెళ్లాయో బయటపడతాయటూ వ్యాఖ్యానించారు. గుమ్మడికాయ దొంగ ఎవరు అంటే భుజాలు తరుముకుంటున్నారంటూ ఎద్దేవా చేశారు. “మీ ఆస్తులు పెంచుకోవడం కోసం పేదల సొమ్ము విదేశాలకు పంచిన వారిని చట్టం వదలదు. చట్టం తనపని తాను చేసుకుంటది.. పేదలను మరిచిపోయిన మీరు అధికార దాహంతో ఎలాంటి కుట్రలు చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారు. ప్రజాక్షేత్రంలో తప్పకుండా దోషులుగా నిలబడాల్సిందే. కారుకూతలు కూస్తున్న నేతలు ఏ టైర్ కింద తలపెడతారు” అంటూ పొంగులేటి ధ్వజమెత్తారు.

## త్వరలో ఉగ్రవాద వ్యతిరేక విధానం

### ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి పటిష్టమైన వ్యూహం
### కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడి



న్యూఢిల్లీ: ఉగ్రవాదులను ఏరిపారేయడంతోపాటు వారి నెట్‌వర్క్‌ను పూర్తిగా ధ్వంసం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చెప్పారు. త్వరలో జాతీయ స్థాయిలో ఉగ్రవాద వ్యతిరేక విధానం తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు. ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి పటిష్టమైన వ్యూహంతో ప్రభుత్వం ముందుకెళ్తోందని అన్నారు. ఉగ్రవాద నియంత్రణపై గురువారం ఢిల్లీలో జరిగిన సదస్సులో అమిత్ షా మాట్లాడారు. రాష్ట్రాల డీజీపీలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భద్రతా, నిఘా సంస్థల అధినేతలు పాల్గొన్నారు. శాంతి భద్రతలు రాష్ట్రాల పరిధిలోని అంశమే అయినప్పటికీ, రాష్ట్రాలు భౌతికమైన సరిహద్దులు కలిగి ఉన్నప్పటికీ, రాజ్యాంగపరంగా కొన్ని పరిమితులు ఉన్నప్పటికీ.. ఉగ్రవాదానికి అలాంటి సరిహద్దులు, పరిమితులు ఉండవని అమిత్ షా గుర్తుచేశారు. అందుకే ఉగ్రవాదాన్ని నిర్మూలించడానికి అన్ని రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి వ్యూహాలు, నిఘా సమాచారాన్ని పంచుకోవడం, పరస్పర సమన్వయం వంటి చర్యలు అవసరమని సూచించారు. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల కోసం మోడల్ ఉగ్రవాద వ్యతిరేక స్క్వాడ్ (ఏటీఎస్), మోడల్ ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ (ఎస్టీఎఫ్) తీసుకు రావాలని యోచిస్తు న్నట్లు వెల్లడించారు. ఉగ్రవాదాన్ని ఎదిరించడానికి ఇవి ఉమ్మడి వేదికలుగా ఉపయోగపడతాయని పేర్కొ న్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు రానున్న యాంటీ%–%టెర్రరిజం పాలసీ, స్ట్రాటజీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భద్రతా సిబ్బంది, పోలీసుల పాత్ర అత్యంత కీలకమని ఉద్ఘాటించారు. ఉగ్రవాద వ్యతిరేక చర్యల్లో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

## సోషల్ సైకోలపై ఏంచేద్దాం?

చేయాలని సీఎం కోరారు. రాష్ట్రంలో కొత్తగా కొన్ని పాలసీలను తీసుకురావాలని, కొత్త టెక్నాలజీలను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరముందని, ఎలాంటి పాలసీలు తీసుకురావాలన్న విషయంపై మీరు కూడా ఆలోచించండంటూ పవన్‌కు సూచించారు. నామినేటెడ్ పోస్టుల విషయంపై కూడా కొంతసేపు ఇద్దరి మధ్య సంభాషణ సాగింది. నామినేటెడ్ పోస్టులను త్వరలో భర్తీ చేయనున్న నేప?థ్యంలో... వాటిలో ఏ పోస్టులు కావాలో చెప్పాలని, ఎవరికి ఇవ్వాలో పేర్లు కూడా సూచించాలని సీఎం ....పవన్‌తో అన్నట్లు సమాచారం. దీనిపై పార్టీ నేతలతో చర్చించి జాబితా ఇస్తామని పవన్ తెలిపినట్లు తెలిసింది.

జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం, న్యూస్






## కార్తీక గురువారం సందర్భంగా సబ్బేళ్ళ చిన్నారెడ్డి జ్ఞాపకార్థం వారి భార్య వీరలక్ష్మి వారి కుటుంబ సభ్యులు చే స్వాములు కి అన్నదానం



జనసముద్రం న్యూస్: బిక్కవోలు,నవంబర్:07తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజ కవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయం లో గత 15 సంవత్సరాలు గా కార్తీకమాసం లో మాలధారణ చేసిన స్వాములుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది.. 13వరోజు మాలధారణ చేసిన స్వాములు కి కార్తీక గురువారం సందర్భంగా సబ్బేళ్ళ చిన్నారెడ్డి గారి జ్ఞాపకార్థం వారి భార్య వీరలక్ష్మి వారి కుమారుడు లక్ష్మీనారాయణ రెడ్డి) శ్రీమతి సత్యవేణి దంపతులు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ అన్నదానం కార్యక్రమం లో సుమారు గా 120 మంది స్వాములు మరియు సబ్బేళ్ళ లక్ష్మీనారాయణ రెడ్డి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ల రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతు ఈ అన్నదాతలు కు ఆ అయ్యప్పస్వామి వారి కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని వారికి వారి కుటుంబ సభ్యులు కి ధన్యవాదాలు తెలియజేశారు అలాగే శ్రీ అయ్యప్పస్వామి వారి నూతన ఆలయం నిర్మాణం లో ఉంది భక్తులు కమిటీ వారికి సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధి కి సహకరించాలి అని కోరారు...





## శ్రీకాళహస్తిలో అఘోరి ఆత్మహత్యాయత్నం

### ముక్కంటి దర్శనానికి తనను అధికారులు అడ్డుకున్నారంటూ ఆందోళనకు దిగారు

అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ న్యూస్ నవంబర్ 7 జనసముద్రం న్యూస్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి వద్ద ఓ అఘోరి ఆత్మహత్యకు ప్రయత్నించారు. దేశ పర్యటనలో భాగంగా శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి వచ్చారు. ముక్కంటి దర్శనానికి తనను అధికారులు అడ్డుకున్నారంటూ ఆందోళనకు దిగారు. తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ ఒంటిపై పోసుకున్నారు.సమయస్ఫూర్తి తో ఆలయ సిబ్బంది నిప్పు పెట్టుకోకుండా అడ్డుకున్నారు. ఎటువంటి అఘాత్యం జరగకుండా ఆపగాలిగారు.

## గ్రామాలలో "బీజేపీ సభ్యత్వం నమోదు" చేయిస్తున్న ఎన్డీఏ సీనియర్ నాయకులు

జనసముద్రం న్యూస్ నవంబర్ 07 ( పామిడి రూరల్ )




పామిడి మండల పరధి లో ఉన్నటువంటి నీలూరు గ్రామం నందు భారతీయ జనతా పార్టీ,అనంతపురం జిల్లా సీనియర్ నాయకులు, బీజేపీ సభ్యత్వ నమోదును నీలూరు గ్రామ ప్రజలను చేర్పించడం జరిగింది.నరేంద్ర మోడీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వ, ప్రాయోజిత పథకాల ద్వారా అనుచిత లబ్ది పొందుతున్నాం, అని హర్షం వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా ముందుకు వస్తు బీజేపీ ప్రాథమిక సభ్యత్వం పొందారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, బీజేపీ మండల అధ్యక్షులు అంజి నాయక్, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి పాల్గొన్నారు.






## వెచ్చ రాధాకృష్ణమూర్తి (లేటు) జ్ఞాపకార్థం 300 మందికి అన్న ప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం

జనసముద్రంన్యూస్, నవంబర్ 7.

పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలో గాంధీ బొమ్మ సెంటర్లో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో ఈరోజు 300 మందికి భోజనాలకు సహకరించిన దాత వెచ్చ రాజేశ్వరి కుమారులు మణిదీప్, మిథున్ కుమార్, సాయి శివ సహకరించడం జరిగినది. ఈ నారాయణ సేవా భోజనాల పంపిణీ కార్యక్రమంలో వెచ్చ రామలక్ష్మమ్మ , వెచ్చ వాసు ధర్మపత్ని సరస్వతి, వెచ్చ యోగేశ్వరరావు, వెచ్చ రాము, అన్న ప్రసాద కమిటీ కన్వీనర్ భవిరిశెట్టి రామారావు, కొమ్మూరి కిషోర్, వాసవి సేవాదళ్ మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి చిన్ని లక్ష్మి , కొల్లిపర వెంకటలక్ష్మి కుమారి, కందుకూరి దేవి తదితరులు నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మద్దిరేవుల సచివాలయంలో సిబ్బంది లేక ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలు

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 7



లక్కి రెడ్డి పల్లె మండలం మద్దిరేవుల గ్రామ సచివాలయం నందు గ్రామ రెవెన్యూ అధికారి గ్రామ సర్వేయర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్ మరియు ఎనర్జీ అసిస్టెంట్ మొత్తం పైకి ఐదు మంది సిబ్బంది లేరు. వీఆర్వో, వెల్ఫేర్ అసిస్టెంట్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు బదిలీలలో వెళ్ళగా వీరు స్థానంలో మరొకరిని భర్తీ చేయవలసి ఉండగా జిల్లా స్థాయి అధికారులు మరిచారు. అంతకుముందే గ్రామ సర్వేయర్ విధులనుండి సస్పెండ్ కావడం తో తీవ్ర సిబ్బంది కొరత ఏర్పడినది. దీనితో ఈ సచివాలయానికి పంచాయతీ పదిమంది సిబ్బంది ఉండవలసినది పంచాయతీ కార్యదర్శి, మహిళా పోలీసు, వెటర్నరీ అసిస్టెంట్, హార్టికల్చర్ అసిస్టెంట్లు మాత్రమే ఉన్నారు. దీనితో సిబ్బంది లేని భారం వీరిపై పడింది. ఉన్న గ్రామ సిబ్బంది రెగ్యులర్ విధులు చేసుకుంటూ అదనపు బాధ్యతలు చేయడంతో ఎప్పుడు ఎవరు సచివాలయంలో అందుబాటులో ఉంటారో ఎవరు ఏ విధులు నిర్వహిస్తున్నారో అంటూ ప్రజలు సతమతమవుతున్నారు. ఖాళీగా ఉన్న స్థానంలో మరొక సచివాలయ సిబ్బందిని నియమిస్తే బాగుంటుందని ప్రజలు భావిస్తున్నారు. ప్రభుత్వం నిర్వహించే సంక్షేమ పథకాలు పింఛన్లు పంపిణీ ఇంటింటికి తిరిగి నిర్వహించేటువంటి సర్వేలు సిబ్బంది కొరతతో చేయాలంటే కష్టతరమవుతుందని ఉన్న సిబ్బంది విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా మండల స్థాయి జిల్లాస్థాయి అధికారిక వర్గం దీనిపై తగు చర్యలు తీసుకొని ఖాళీ ఏర్పడిన స్థానంలో సచివాలయ సిబ్బందిని నియమిస్తే ప్రజలకు మేలు చేసిన వారు అవుతారని గ్రామస్తులు భావిస్తున్నారు. మండలంలోని అన్ని గ్రామాల పైకి మద్దిరేవుల గ్రామంలో భూములు ఆన్లైన్ లో లేక రైతులు సాగు చేసుకుంటున్న భూముల కు 1బి, అడంగల్ రావడంలేదని, ఒకరి భూములు ఒకరి పేరు పైన గతంలో ఉన్న అధికారులు




ఎక్కించడంతో సమస్యను పట్టించుకునే నాధుడే కరువయ్యారని విమర్శలున్నాయి. రైతులు సాగు చేసిన పంటలకు బ్యాంకులలో లోన్ తీసుకోవాలన్న ఇబ్బందికి గురవుతున్నామని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయంపై ఎంపీడీవో జి.రెడ్డయ్యను జనసముద్రం ప్రతినిధి వివరణ కోరగా పై జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఖాళీగా ఉన్న సిబ్బందిని త్వరలో భర్తీ చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొనసాగించేలా చూడడ కోసంఉన్న సిబ్బందికి అదనపు బాధ్యతను ఇచ్చి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ ఈ విషయం పై మాట్లాడుతూ గ్రామము అభివృద్ధి చెందాలన్నా తగినంత సిబ్బంది అవసరమన్నరు .ప్రజల అవసరాల నిమిత్తం జిల్లా అధికారులు స్పందించి వెంటనే మా గ్రామానికి సిబ్బందిని నియమించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారుల దృష్టికి గతంలోనే నేను వారి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.

## వైసిపి నాయకులు హత్యా రాజకీయాలకు స్వస్తి పలకాలి.. యాగంటి మల్లిఖార్జునరావు

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, నవంబర్ 7.

దుర్గి మండలం శ్యామరాజుపురం గ్రామంలో వైసిపి నాయకుల చేతులలో గాయపడిన బీసీ సామాజిక వర్గానికి చెందిన గోకుల గౌరి యాదవ్ ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన యాగంటి రెండు రోజుల క్రితం జమ్మలమడక గ్రామానికి చెందిన వైసిపి నాయకులు మరియు శ్యామరాజుపురం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ముందు ప్లాన్ ప్రకారం తెలుగుదేశం పార్టీ నాయకుడు హత్యకు ప్లాన్ చేశారని వెల్లడించారు.. వైసీపీ నాయకులు వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేసిన హత్యలు, దౌర్జన్యాలు, దాడులు, భూ దందాలు, అక్రమాలు,మా ప్రభుత్వం లో కొనసాగిస్తామంటే మా కార్యకర్తలు, ఎన్డీఏ నాయకులు, మా ఎన్డీఏ ప్రభుత్వం తిరిగి వడ్డీతో సహా చెల్లిస్తామని వెల్లడించారు... మాచర్ల నియోజకవర్గం లోని గ్రామాల అభివృద్ధికి మరియు గ్రామాల్లో ప్రశాంత వాతావరణానికి మా ప్రభుత్వం మరియు మా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కృషి చేస్తున్నారని వైసీపీ నాయకులు హత్య రాజకీయాలకు స్వస్థ పలికి మా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమానికి మా ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధికి అందరూ సహకరించాలని వెల్లడించారు. మా ఎన్డీఏ కార్యకర్తలకు ఏ ఒక్క వైసీపీ పార్టీ నాయకుడు హాని చేసినా వదిలిపెట్టబోమని మాచర్ల మార్కెట్ యార్డ్



మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు హెచ్చరించారు. పోలీసు వారు కూడా నిష్పక్షపాతంగా వ్యవహరించి ముద్దాయిలని అరెస్ట్ చేసి హత్య యత్నం కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచాలని యాగంటి డిమాండ్ చేశారు.



## కుంచపు నాగన్న మృతదేహానికి నివాళులర్పించిన యనమల మదనమోహన్

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 6

లక్కిరెడ్డిపల్లి మండలం పందేళ్ళపల్లి గ్రామం జె వడ్డేపల్లి లో అనారోగ్యంతో మృతి చెందిన కుంచపు నాగన్న పార్థవాదేహానికి మండల యువ నాయకుడు యనమల మదన్ మోహన్ నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులతో పాటు, పందిళ్ళపల్లి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓట్ల చేరికలో మొదటి స్థానం కారంపూడి

### క్లస్టర్ ఇన్ చార్జ్ లు చిరుమామిళ్ల శ్రీను, కోదాడ ప్రభాకర్ ను అభినందించిన ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, నవంబర్ 7, కారంపూడి



ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కారంపూడి లో 1000 పైగా ఓట్లు దరఖాస్తు చేయించి నియోజకవర్గంలో మొదటి స్థానంలో నిలబెట్టిన క్లస్టర్ ఇన్ చార్జ్ లు చిరుమామిళ్ల శ్రీను, కోదాడ ప్రభాకర్ ను మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం ప్రత్యేకంగా అభినందించారు. కారంపూడి మండలలో అధికారులు, నాయకుల సహకారంతో .. మాచర్ల నియోజకవర్గంలో కారంపూడి మండలాన్ని మొదటి స్థానం కైవసం చేసుకునేలా కృషి చేశారని చిరుమామిళ్ల శ్రీను , కోదాడ ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో ఎమ్మెల్సీ ఓట్లకు నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరూ కూటమి ప్రభుత్వం తరఫున ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తెనాలి మాజీ ఎమ్మెల్యే, ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అఖండ మెజార్టీతో గెలిపించవలసిందిగా చిరుమామిళ్ల శ్రీను, కోదాడ ప్రభాకర్ కోరారు .



## దివ్యాంగులకు వీల్ చైర్లు మరియు ట్రై సైకిల్స్ అందజేత

జనసముద్రం న్యూస్, నవంబర్ 7, మాచర్ల.మాచర్ల నియోజకవర్గంలో ఉన్న దివ్యాంగులకు సువర్ణ అవకాశం. వీల్ చైర్లు మరియు ట్రై సైకిల్స్ కావలసిన వారు ఈ క్రింద పేర్కొనబడిన డాక్యుమెంట్స్ తో1. ఆధార్ కార్డు జిరాక్స్2. రేషన్ కార్డు జిరాక్స్3. ఫోన్ నెంబర్ 4. పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు-25. సదరం సర్టిఫికేట్ జిరాక్స్6. దివ్యాంగత్వాన్ని నిర్ధారించే ఫోటోలు తో మాచర్ల పట్టణంలోని సొసైటీ కాలనీ లో గల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కార్యాలయంలో సంప్రదించాలని ఎమ్మెల్యే కార్యాలయం గురువారం తెలియజేసింది.




## నూతన గురు నిలయాన్ని ప్రారంభించిన కడప కథోలిక మేత్రాసన పీఠాధిపతి గాలిబాలి

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 7మండల కేంద్రంలోని రాయచోటి-వేంపల్లి జాతీయ రహదారిలో వెలసినటువంటి సెయింట్ జోసెఫ్ క్యాథలిక్ చర్చి ఆవరణలో నూతన గురు నిలయాన్ని గురువారం కడప కథోలిక మేత్రాసన పీఠాధిపతి రెవరెండ్ డాక్టర్ గాలిబాలి ప్రారంభించారు.ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లి విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ విజయమోహన్ రెడ్డి మాట్లాడుతూ కథోలిక గురువుగా 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని నూతన గురు నిలయాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.లక్కిరెడ్డిపల్లి విచారణ గత 20 సంవత్సరములుగా దినదినాభివృద్ధి చెందుతూ ఉందని రాబోయే రోజుల్లో ఇంకా మెండుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలియజేశారు. అనంతరం బిషప్ గాలిబాలి ఆధ్వర్యంలో దివ్యబలి పూజను ఘనంగా సమర్పించారు.అనంతరం చర్చి ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడప మేత్రసన గురువులు,కన్యా స్త్రీలు,సంఘ పెద్దలు, విశ్వాసులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నిరుపేద చిన్నారికి కొండంత కష్టం

చిట్వేలి జనసముద్రం నవంబర్ 7

చిట్వేలి సత్తెమ్మ వీధికి చెందిన 8 పెరిమేటి రిషి ఏళ్ల బాలుడు ఇటీవల కుక్క కాటుకు గురైన విషయం మనకందరికీ విధితమే, గత ఐదు రోజుల నుండి ఆ బాలుడు రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు, మర్మావయవాలపై దాడి చేయడం కారణంగా, కుట్లు వేసిన చోట వాపు వచ్చి ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం కనిపిస్తుంది మెరుగైన వైద్యం కోసం తిరుపతి వెళ్ళండి, లేకపోతే ప్రాణాలకు ప్రమాదం జరిగే అవకాశం ఉంది, అని రాజంపేట వైద్యులు సూచించారు. ఆ బాలుని తండ్రి రెండు సంవత్సరాల క్రితం యాక్సిడెంట్లో చనిపోయాడు, తల్లి పెరిమేటి రిషి వసంతమ్మ రోజు కూలి, మరియు పెన్షన్ డబ్బులతో జీవనం గడుపుతున్నారు, ఇప్పటివరకు వైద్య ఖర్చులకు బంధువులు సాయం చేశారు, వారందరి ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రమే..మనసున్న దాతలు దయతలచి ఆర్థిక సహాయం చేస్తే తిరుపతి తీసుకువెళ్లి తన బిడ్డ ప్రాణాలను నిలబెట్టుకుంటామని ఈరోజు సాయంత్రం వచ్చి వారి మొర ఆలకించారు.. దాతలారా ఇప్పటివరకు మనం ఎంతో మందికి సహాయం చేసి ఉంటాం, అదేవిధంగా అందరం కలిసి చేయి చేయి కలుపుదాం మనకు తోచిన సహాయం చేసి ఈ చిన్నారి బాలుని ప్రాణాలను నిలబెడదాం దాతలు ఈ క్రింది మొబైల్ నెంబర్లకు ఫోన్పే ద్వారా ఆర్థిక సహాయం చేయగలరు..86882 74996 - గాడి ఇంతియాజ్ అహ్మద్ 96037 84434 - టి.రమేష్ (పేషెంట్ తరఫున బంధువు)



## ప్రజా వ్యతిరేక విధానాల పై పోరాటం చేద్దాం

జనసముద్రం న్యూస్, విశాఖపట్నం,నవంబర్7, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రేపటి నుండి సిపిఎం ప్రజాపోరుకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సిపిఎం విశాఖజిల్లాలో 8 నుండి 14వరకు ప్రజాపోరు నిర్వహిస్తుందని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి.కుమార్ తెలిపారు.గురువారం జగదాంబ వద్ద గల సిపిఎం జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ బి.గంగారావు, బి.జగన్, పి.మణి, వి.కృష్ణారావులతో కలిసి ప్రజాపోరు పోస్టర్ ఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి, రాష్ట్ర టిడిపి కూటమి ప్రభుత్వాలు ధరలు అదుపుచేయటానికి ఎటువంటి చర్యలు లేవన్నారు. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ చర్యలు వేగవంతం చేయడంతో పాటు విద్యుత్ భారాలు భారీగా పెంచిందన్నారు. ఉచిత ఇసుక అమలు, ఖాళీపోస్టులు భర్తీ, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, లేబర్‌కోడ్స్ రద్దుచేయాలని తదితర డిమాండ్లతో ఈ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 8వ తేదీ నుండి 14వరకు ఇంటింటికి కరపత్రాలు పంపిణీ, పాదయాత్రలు, గ్రూపు మీటింగులు, సచివాలయాల వద్ద నిరసనలు చేపట్టి 14న ఎమ్మార్వో ఆఫీస్‌ల ఎదుట ధర్నాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.



## ప్రధాన సి సి రోడ్డుకు భూమి పూజ చేసిన ఆర్.ఆర్. రమేష్,ఈ.ఓ. గోపాల్



జనసముద్రం న్యూస్ నవంబర్ 07 ( పామిడి )

గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు గురువారం రోజున ఆమిదాల వీధి నందు సిసి రోడ్డు కు భూమి పూజ చేసిన పామిడి పంచాయతీ ఈ.ఓ. గోపాల్, మరియు పామిడి సమన్వయకర్త ఆర్. ఆర్.రమేష్ సి.సి రోడ్డు కు భూమి పూజ చేశారు. గత 40 సంవత్సరాల నుంచి కల్వర్టు సైడ్ డ్రైనేజ్ కాలువలు వేసిన డాకలు లేదు, అందుకు పామిడి ఇన్చార్జ్ ఈశ్వర్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి పామిడిలో అభివృద్ధి పనులు వేగవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పామిడి తెలుగుదేశం పార్టీ, కూటమి నాయకులు, కార్యకర్తలు మైనారిటీ అధ్యక్షుడు కొట్టం మాలిక్,బొమ్మ మోహన్, వడ్డే శివ, పత్రా శ్రీనివాసులు, తేల్ భాష, డేంజర్ రఫీ,మరియు తదితరులు పాల్గొన్నారు.



## కడప ఆమీన్ పీర్ దర్గా గంధం ,ఉరుసు మహోత్సవానికి రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు ఆహ్వాన పత్రిక అందజేసిన కమిటీ సభ్యులు

రాయచోటి న్యూస్ జన సముద్రం

కడప ఆమీన్ పీర్ పెద్ద దర్గా గంధం మరియు ఉరుసు 16:11:2024 నుండి 21:11:2024 వరకు జరిగే మహోత్సవానికి విచ్చేయ వలసిందిగా రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గురువారం రోజు రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో కడప దర్గా పీఠాధిపతుల శిష్య బృందం గంధ మహోత్సవ ఆహ్వాన పత్రికను ప్రసాద్ బాబు గారికి అందజేశారు.

## ఏపీలో త్వరలో ఎస్సీలకు రూ.50,000 రాయితీతో రుణాలు

జనసముద్రంన్యూస్, నవంబర్ 7, అమరావతి : ఏపీలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాల మంజూరుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.తొలి విడతలో 1,732 మందికి లబ్ధి చేకూర్చనుంది.ఈ నెల 10వతేదీ లోగా అర్హులను ఎంపికచేయాలని అధికారులను ఆదేశించింది. నర్సరీ, విత్తనాల తయారీ, ఆటో కొనుగోలు, ఫొటో స్టూడియో, బ్యూటీ పార్లర్, చిన్న దుకాణాల ఏర్పాటుకు రూ. లక్ష నుంచి రూ.3 లక్షల రుణం ఇస్తారు. ఇందులో రూ.50 వేల రాయితీ ఉంటుంది. వడ్డీ చెల్లింపుపై త్వరలో క్లారిటీ రానుంది.

# హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**హుస్నాబాద్ మున్సిపాలిటీ లో రేషన్ షాపులు పెరిగేలా చర్యలు తీసుకుంటాం**

**బుడగ జంగాల కాలనీ కి అవసరమైన రోడ్లు మంజూరు చేస్తం**

**బుడగ జంగాల కాలనీ చౌరస్తా లో ఇందిరా గాంధీ విగ్రహం పెట్టుకొని చౌరస్తా అభివృద్ధి చేస్తాం**

**సమగ్ర కుల గణన ఇంటింటి కుటుంబ సర్వే లో తెలంగాణ దేశానికి దిక్సూచి**

**ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి మీ అందరి సమక్షంలోనే లబ్దిదారుల ఎంపిక జరుగుతుంది – మంత్రి పొన్నం ప్రభాకర్**



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 7) హుస్నాబాద్ నియోజకవర్గంలో హుస్నాబాద్ మున్సిపాలిటీలో 3,4,5,18 వార్డుల్లో ఒక్కో వార్డుకు 50లక్షల చొప్పున 2 కోట్ల రూపాయలతో రోడ్లు ,మురుగు కాలువల నిర్మాణం తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు సిద్ధిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ శంఖు స్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలోని 20 మున్సిపల్ వార్డుల్లో 50 లక్షల చొప్పున ప్రతి వార్డులలో పనులు చేపట్టడం జరిగిందన్నారు.ఈరోజు 3,4,5,10 వార్డులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకున్నమని తెలిపారు. హుస్నాబాద్ లో రీడింగ్ రూమ్స్ పేరుతో అన్ని కులాలకు 45 లక్షల చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. బుడగ జంగాలకు కూడా ఇందిరమ్మ పేరు మీద కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. బుడగ జంగాల కాలనీ వద్ద ఇందిరమ్మ విగ్రహం ఏర్పాటు చేసి ఆ చౌరస్తా ను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. బుడగ జంగాల కాలని కి అవసరమైన రోడ్లు నిర్మిస్తామని అందుకు సంబంధించిన వాటి వివరాలు సేకరించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. హుస్నాబాద్ పట్టణంలో గాంధీ , అంబేద్కర్ ,నాగరం , కరీంనగర్ చౌరస్తా ల అభివృద్ధికి 50 లక్షల చొప్పున కేటాయించుకున్నామన్నారు. ఎల్లమ్మ చెరువు బండ్ అభివృద్ధికి 18 కోట్ల రూపాయలు టెండర్ ఐపోయి సిద్ధంగా ఉందనీ హుస్నాబాద్ లో పూర్తైన భవనాలు ఏసిపి, ఆర్డీవో , మార్కెట్ , లైబ్రరీ , మున్సిపాలిటీ, కరీంనగర్ 4 లైన్ల రహదారి మొదటి దశకు 75 కోట్లకు కేటాయించడం జరిగిందనీ,150 పడకల ఆసుపత్రి , సర్వాయి పాపన్న గౌడ్ టూరిజం అభివృద్ధి , మహాసముద్రం గండి అభివృద్ధి , ఆర్టీవో ఆఫీస్ స్థలం సేకరించడం జరిగింది.. స్టేడియం పనులు ఇలా అన్నిటికీ ఒకేసారి ప్రారంభించుకోవడానికి ముఖ్యమంత్రి లేదా ఉప ముఖ్యమంత్రి గారిని తీసుకొచ్చి ఫౌండేషన్ వేయాలని కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.హుస్నాబాద్ లో వర్షాలకు వరద నీరు ఇళ్లలోకి రాకుండా డ్రైనేజీ సిస్టమ్ ఏర్పాటు చేయడానికి ఒక ప్రణాళిక బద్దంగా ముందుకు పోతున్నామన్నారు.హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు చిరస్థాయిగా గుర్తుండేలా కార్యక్రమాలు చేపడుతున్నారు. వరి ధాన్యం కొనుగోలు ,పత్తి మార్కెట్ కేంద్రాలు ప్రారంభించుకున్నామని తెలిపారు. ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయడానికి ఇండస్ట్రియల్ ఎండీ తో కలిసి చౌటపల్లి వద్ద స్థల పరిశీలన చేశామని దాని వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని ఏదైనా సలహాలు సూచనలు చేయవచ్చని పేర్కొన్నారు.హుస్నాబాద్ ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి నియోజకవర్గ ప్రజల గౌరవాన్ని పెంచుతానని హామీ ఇచ్చారు.తెలంగాణ ఒక రోల్ మోడల్ గా దేశానికి దిక్సూచి లాగ కుల గణన సర్వే జరుగుతుందనీ ప్రజలంతా సహకరించాలని కోరారు.ఈ సర్వే ఎక్స్ రే మాదిరి సమాజం లో ఉన్న రుగ్మతలు తేడాలు తెలుసుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. హుస్నాబాద్ పట్టణంలో ఎన్యుమరేటర్స్ తో కలిసి ఇంటికి స్టిక్కరింగ్ వేశారు. సమగ్ర కుల గణన ఇంటింటి కుటుంబ సర్వే కి ప్రజలంతా సహకరించాలని కోరారు. తెలంగాణ లో ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే 10 లక్షల ఆరోగ్య శ్రీ , 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్ ఇస్తున్నామని ఎవరికైనా రాకపోతే అధికారులను సంప్రదించాలన్నారు.మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అందిస్తున్నామన్నారు.వ్యవసాయానికి సంబంధించి 2 లక్షల లోపు రైతు రుణమాఫీ పూర్తైందనీ. 2 లక్షల పైన ఉన్న వారికి కుటుంబ నిర్ధారణ పూర్తైంది పైన డబ్బులు చెల్లిస్తే మిగిలినవి మాఫీ అవుతాయి త్వరలోనే దానికి సంబంధించిన విది విధానాలు వస్తాయన్నారు. హుస్నాబాద్ పట్టణంలో 2006 లో 8 రేషన్ షాపులు ఉంటే 2024 లో కూడా 8 ఉండడం దురదృష్టకరమన్నారు ఎంత జనాభా కి ఎన్ని రేషన్ షాపులు ఉండాలని వివరాలు సేకరించాలనీ అధికారులను ఆదేశించారు.హుస్నాబాద్ పట్టణంలో కొత్త రేషన్ షాపులు తీసుకొచ్చి ప్రజల ఇబ్బందులు తొలగిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి, మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న , వైస్ చైర్మన్ ఐలేని అనిత, సిద్దిపేట గ్రంథాలయ కమిటీ చైర్మన్ కేడం లింగమూర్తి ,సింగిల్ విండో చైర్మన్ శివయ్య, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ , కౌన్సిలర్లు ,ఇతర ముఖ్య నేతలు..

## హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వోడితల ప్రణవ్ మీడియా సమావేశం

**దళిత బంధు,సన్నవడ్లకు బోనస్ ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే-ప్రణవ్.**

**చంపినోడే సంతాపం తెలిపినట్టు ఉంది..**

**.రెండేళ్లు ఎమ్మెల్సీగా ఉండి,ప్రభుత్వ విప్ గా ఉండి దళితులను మోసం చేసిన వ్యక్తి కౌశిక్ రెడ్డి..**

**- సమగ్ర కులగణన సర్వే దేశానికే ఆదర్శం.**

**- దళితులను మోసం చేసిన వ్యక్తి కౌశిక్ రెడ్డి.**

**- ఆందోళన వద్దు,500 బోనస్ ఇచ్చి తీరుతాం.**

**- ఏళ్లుగా పరిష్కారం కానీ సమస్యలకు ప్రజాప్రభుత్వంలో పరిష్కారం అయ్యేలా కృషి.**

**- ఎమ్మెల్యే భూ కబ్జాల బాగోతం ఒక్కొక్కటిగా బయటికి తీస్తాం.**

**- కౌశిక్ నువ్వొక రాజకీయ బచ్చావి,కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదు.**

**- ఇందిరమ్మ ఇళ్ల విషయంలో పారదర్శకత పాటిస్తాం.**



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 7) గత కొన్నిరోజులుగా హుజురాబాద్ శాసన సభ్యుడు కౌశిక్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యల పట్ల పట్ల తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ హు జూ రాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.హుజురాబాద్ అభివృద్ధిపై మేము దృష్టిసాధిస్తే ఒక్క రూపాయి కూడా పనిచేయకుండా భూకబ్జాలకు వంతపాడుతూ, రాజకీయ పబ్బం గడుపుతున్నారని ఎద్దేవాచేశారు.భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మొట్టమొదటిసారిగా తెలంగాణలో రాహుల్ గాంధీ సూచనల మేరకు రేవంత్ రెడ్డి సారథ్యంలో సమగ్ర కులగణన చేపడుతున్నామని దీనికి ప్రతి ఒక్కరు తమ వివరాలను అధికారులకు తెలుపాలని కోరారు.రెండేళ్లు ఎమ్మెల్సీగా ఉండి,ప్రభుత్వ విప్ గా ఉండి దళితులను మోసం చేసిన వ్యక్తి కౌశిక్ రెడ్డి అని ఇప్పుడు టెంట్ వేసుకొని కూర్చోవడం చంపినోడే సంతాపం తెలిపినట్టు ఉంటుందని అన్నారు.కౌశిక్ రెడ్డి మాటలు వింటే కుక్కతోక పట్టుకొని గోదావరి ఈదినట్టు ఉంటుందని,ఓట్ల కోసం వాడుకున్నారే తప్ప దళితుల కోసం ఏనాడు ఆలోచించలేదని,మరోసారి కౌశిక్ రెడ్డి మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు.దళితుల అభ్యున్నతి కోసం ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని త్వరలో రెండవవిడత దళిత బంధు అందజేస్తామని,మునుపటిలాగా దళారివ్యవస్థ లేకుండా చూస్తామని ఇప్పటికే ఈ విషయానికి సంబంధించి ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి,మంత్రులకు సంభందించి అన్ని వివరాలు సమర్పించామని అన్నారు.అలాగే వడ్ల కొనుగోలు విషయంలో ఎమ్మెల్యే రైతులను తప్పుదారి పట్టిస్తున్నారని,చెప్పిన మాట ప్రకారం రైతులకు సన్నవడ్లకు క్వింటాకి 500 బోనస్ ఖచ్చితంగా ఇస్తామని,దీనిపై రైతులు ఏలాంటి ఆందోళన చెందవద్దని కోరారు.కొనుగోలుపై మంత్రులు, కలెక్టర్,నేను సమీక్ష జరిపామని కొనుగోళ్లు సజావుగా జరుగుతున్నాయని అన్నారు.రుణమాఫీ విషయంలో ఇప్పటికే 2లక్షల వరకు మాఫీ అయ్యాయనీ,సాంకేతిక కారణాల వలన రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ పూర్తి చేస్తామని తెలిపారు.పదేళ్ల బిఆర్ఎస్ పరిపాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యిందని ఇప్పుడు దాన్ని సర్దిద్దుకుంటున్నామని అన్నారు.ఈసారి వర్షాలు కొంత ఆలస్యంగా పడడం వల్ల చెరువులో చేపలు కలపడం లేట్ అయిందని అయినా కూడా ఇప్పటివరకు 50 శాతం పూర్తి చేసామని తెలిపారు.ప్రభుత్వ కార్యక్రమానికి,పార్టీ కార్యక్రమానికి తేడా తెలవని,అవగాహన రాహిత్యంగా మాట్లాడుతున్న కౌశిక్ రెడ్డి హుజురాబాద్ లో రొయ్యపిల్లలను ఎక్కడ కలిపారో చూపించాలని కోరారు.తన సొంత మండలమైన వీణవంకలో సాక్షాత్తు ఎమ్మెల్యే,అతని అనుచరుడు భూకబ్జాలకు పాల్పడ్డాడని సంచలన ఆరోపణ చేశారు.అమెరికాలో ఉంటున్న శివప్రియ భూమి ఆక్రమణ చేసి తద్వారా సంబంధిత ఎమ్మార్వో ను ఒత్తిడి చేసి సంతకాలు ఫోర్జరీ చేసి ఆ భూమిని దొంగ రిజిస్ట్రేషన్ చేపించుకున్నారని ఇది నిజం కాదా చెప్పాలని కోరారు.వీణవంక మండల రెవెన్యూ అధికారి,ధరణి ఆపరేటర్ సస్పెండ్ అయ్యారని దీనికి సమాధానం చెప్పాలని, ఒక్కొక్కటిగా హుజురాబాద్ లో కౌశిక్ రెడ్డి చేసిన భూ దందాలు బయటికి తీస్తామని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడి ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఏల్లుగా పరిష్కారం కానీ సమస్యలకు ఇప్పుడు పరిష్కారం చూపిస్తున్నామని అందులో భాగంగానే హుజురాబాద్ వాకర్స్ అసోసియేషన్ వారు అడగగానే ఎంత కష్టమైనా పదిలక్షల రూపాయలతో వాకర్స్ ట్రాక్,పాఠశాల మైదానానికి గేట్ అమలుకు ఉత్తర్వులు మంజూరు అయ్యాయని అన్నారు. ఇదేవిధంగా రానున్న రోజుల్లో హుజురాబాద్ అభివృద్ధికి మరింత బాధ్యతగా పనిచేస్తామని అన్నారు.ఇందిరమ్మ ఇళ్లు విషయంలో కూడా పారదర్శకత పాటిస్తామని అన్నారు.ఇంకోసారి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేదిలేదని హుజురాబాద్ లో అడుగుకూడా పెట్టనివ్వమని హెచ్చరించారు. మీడియా సమావేశంలో హుజరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూతన దంపతులను ఆశీర్వదించిన టిఆర్ఎస్ నాయకులు

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:భువనగిరి మండలంలోని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు వడాయిగూడెం, బిఆర్ఎస్,గ్రామ శాఖ అధ్యక్షుడు, శెట్టి శ్రీకాంత్ యాదవ్ వివాహంలో పాల్గొన్న బిఆర్ఎస్ భువనగిరి మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు మాజీ ఎంపీపీలు,కేశపట్నం రమేష్, అతికం లక్ష్మీనారాయణ గౌడ్,భువనగిరి మండల మాజీ, జడ్పిటిసి సందెల సుధాకర్,అబ్బగాని వెంకట్ గౌడ్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్ గౌడ్, బి ఆర్ఎస్ జిల్లా యువ నాయకుడు, డా. ర్యాకల శ్రీనివాస్ గపాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇట్టి కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల నాయకులు. ములే నాగేంద్రబాబు,సిలివేరు మధు,పోల ప్రవీణ్ కుమార్ గౌడ్, జనగాం మహేష్, బాత్కా అశోక్,గంజి సందీప్,యశ్వంత్, హైమద్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి - జూనియర్ సివిల్ జడ్జ్ అసదుల్లా షరీఫ్

జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట: నవంబర్ 7: విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జ్ ఆసాదుల్లా షరీఫ్ అన్నారు. బుధవారం స్థానిక బాలురు పాఠశాల లో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జ్ అసదుల్లా షరీఫ్ మాట్లాడుతూ.... విద్యార్థి దశ నుండి చట్టాలపై అవగాహన కలిగి ఉంటే నూతన సమాజానికి తోడ్పాటును అందిస్తారని అన్నారు న్యాయ శాస్త్రాన్ని ప్రతి ఒక్కరు చదవడానికి ముందుకు రావాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడికొప్పుల కిరణ్, ఏ జి పి సత్యం, న్యాయవాదులు కొమిరెడ్డి సత్తన్న, శివ శంకర్, సురేందర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోళ్ళు సక్రమంగా జరిగే విధంగా చూడాలి.

### - మిల్లర్ల సమస్యలు పరిష్కరిస్తాం

### - జిల్లాలో పర్యటించిన ఇంచార్జీ కమిషనర్ ఆర్వీ కర్ణన్.

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 7) ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఎటువంటి అవంతరాలకు తావు లేకుండా కొనుగోళ్లు సక్రమంగా జరిగే విధంగా చూడాలని ఇంచార్జీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ అధికారులను ఆదేశించారు...బుధవారం గంగాధర మండలం మధురానగర్ లో ఐ.కి.పి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐకేపీ సెంటర్లలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో సరిపడా ప్యాడి క్లీనింగ్ మెషిన్స్ అందుబాటులో ఉంచాలని, సెంటర్లలో వరి ధాన్యాన్ని క్లీనింగ్ చేసి కొనుగోలు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల ధాన్యాన్ని వేగవంతం చేయాలని అలసత్వం వహించరాదని అధికారులకు ఆదేశించారు. తేమశాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ట్రాన్స్పోర్ట్ చేయాలని అధికారులకు ఆదేశించారు కమిషనర్ ఆరబోసిన ధాన్యం యొక్క తేమ శాతాన్ని పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు.అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ పాల్గొన్నారు.

## అనారోగ్యం తో బాధపడుతూ వృద్ధురాలి ఆత్మహత్య

జన సముద్రం న్యూస్ గాంధారి నవంబర్ 7



కామారెడ్డి జిల్లాగాంధారి మండలం గండివేట గ్రామానికి చెందిన ద్యానబోయిన నాగవ్వ అలియాస్ ( నాగమణి, )వయస్సు: 71 సంవత్సరాలు గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండేది, అదే విషయమై బుధవారం నాడు మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో ఆరోగ్య నిమిత్తం సీతాయిపల్లి లో గలడాక్టర్ దగ్గరికి వెళ్తానని చెప్పి ఇంటి నుండి వెళ్లి తిరిగి రాకపోవడంతో, కొడుకు భాస్కర్ ఆమెను వెతుక్కుంటూ సీతాయిపల్లి వైపు వెళ్లగా అతని తల్లి యొక్క బ్యాగు, చెప్పులు పీర్ల బావి వద్ద కనపడగా , అట్టి పీర్ల బావి లో ఫైర్ సిబ్బంది సహాయంతో వెతకగా గురువారం రోజు ఉదయం 08.00 గంటలకు నాగవ్వ మృత దేహం దొరికినది. కొడుకు భాస్కర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనదని గాంధారి ఎస్సై ఆంజనేయులు తెలిపారు



## విలేకరులకు నివేశన ఇంటి స్థలాలు పట్టా మంజూరు చేయాలి.

### ఇంటి స్థలాలు పట్టా మంజూరు ఇందిరమ్మ ఇండ్ల కేటాయించాలి.

### అవినీతి అక్రమాలను లంచాల అధికారులను భూ కబ్జా ప్రతిదీ కలం ద్వారా పత్రికలలో నిజాలను నిర్భయంగా ప్రజలకు చేరవేసేది పత్రికా రిపోర్టర్లు.

జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ నవంబర్7:

ఎల్కతుర్తి మండల విలేకరులకు నివేశన ఇంటి స్థలాలు పట్టా మంజూరు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు కొరకు హనుమకొండ జిల్లా అడిషనల్ జిల్లా కలెక్టర్ వెంకట్ రెడ్డి వినతి పత్రం ఇచ్చినవారు జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శనిగరప్ వెంకటేష్, హుస్నాబాద్ జన సముద్రం పత్రిక అసెంబ్లీ కాన్స్టెన్సీ ఇంచార్జ్ ఎర్రోళ్ల సతీష్ కుమార్. మండల యువజన నాయకులు అంబాల రాజకుమార్.సమాజంలో సేవ స్వచ్ఛంద కార్యక్రమంలో ముందు భాగంలో ఉండేవారు పత్రికా రిపోర్టర్లు సొసైటీలో అవినీతి అక్రమాలను లంచాల అధికారులను భూ కబ్జా ప్రతిదీ కలం ద్వారా పత్రికలలో నిజాలను నిర్భయంగా ప్రజలకు చేరవేసే పత్రికా రిపోర్టర్లు కరోనాకాలంలో చాలామంది మరణించినారు వారి గురించి కేంద్ర ప్రభుత్వం బిజెపి మోడీ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ పట్టించు కోలేదు హుస్నాబాద్ నియోజకవర్గం శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర రావణ శాఖ బిసి సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ద్వారా అధికారులకు రిపోర్టర్లకు ఇంటి స్థలాలను కేటాయించే విధంగా ఇందిరమ్మ ఇండ్లను కూడా పత్రిక విలేకరులకు మీడియా రిపోర్టర్లకు ఇప్పించే విధంగా మా వంతు కృషి చేస్తామని పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపినారు . ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగరపు స్వరూప వెంకటేష్..



## కొత్త ఓటర్ లిస్ట్ కోసం హుజరాబాద్ నియోజకవర్గం లో వివిధ వర్గాల నేతలతో సమావేశం

జనసముద్రం న్యూస్ (కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 7)

హుజురాబాద్ నియోజక వర్గ వివిధ పార్టీ నాయకులతో ఓటర్ లిస్ట్ సమీక్ష సమావేశం నిర్వహించిన హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, కొత్త ఓటర్ నమోదు 2025 జనవరి వరకు 18 సంవత్సరాలు నిండిన వారు ఈనెల 28 వరకు ఓటు అప్లై చేసుకోవాలని మరియు మార్పులు చేర్పులు చేసుకోవాలని జనవరి 6వ తేదీన ఫైనల్ ఓటర్ లిస్టులో పేరు నమోదు చేయబడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు టీడీపీ నాయకులు కామణి రాజేష్యం ,తదితరులు పాల్గొన్నారు.

## సంగం (కే) గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా పి.జనార్దన్ రెడ్డి నియామకం.

జనసముద్రం ప్రతినిధి:- కథనం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ డివిజన్ ఝరసంగం మండలం పరిధిలోని తుమ్మన్ పల్లి గ్రామ పంచాయితీ మధిర గ్రామం అయిన సంగం (కే) గ్రామం లో బిఆర్ఎస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు గా పట్లోల జనార్దన్ రెడ్డి, నియామకం అయినట్టు జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు గురువారం రోజు ఝరసంగం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇంటి ఇంటి కూల గణన సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించిన తర్వాత ఝరసంగం లో ఏర్పాటు చేసిన కార్య కర్తల సమావేశంలో ఎంఎల్ఏ, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ ఛైర్మెన్ ఎం శివకుమార్, తో కలిసి ఆయన మాట్లాడుతూ సంగం కే గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గా పట్లోల జనార్దన్ రెడ్డి, నీ నియమిస్తున్నట్లు ప్రకటించారు. తన స్వగ్రామం ఝరసంగం అని తన గ్రామానికి ఒక కిలోమీటరు దూరంలో ఉన్న సంగం కే గ్రామస్తులు అందరితో కూడా తనకు పరిచయాలు ఉన్నాయి అని అన్నారు. సంగం కే గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్య కర్తలకు ఏ అవసరం వచ్చినా కూడా 24 గం లు తన ద్వారాలు తెరిచే ఉంటాయని, కార్య కర్తలకు కంటి రెప్పల కపాడుకుంటామని అన్నారు. మీకు ఏ విధమైన అవసరం ఉన్న మండల పార్టీ అధ్యక్షులు, గాని లేదా మండల కేంద్రంలో అందుబాటులో ఉన్న సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ బొగ్గుల సంగమేశ్వర్ పాటిల్, కు గాని జహీరాబాద్ ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో నేరుగా తనకు కానీ కలిసి మీ సమస్యలను చెప్పుకోవచ్చని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మా కార్యకర్తల జోలికి వస్తె సహించేది లేదని అన్నారు. సంగం కే గ్రామంలో ఇప్పటి వరకు బిఆర్ ఎస్ పార్టీ లో పని చేసిన కొందరు నాయకులు తమ పార్టీ ద్వారా లబ్ధి పొంది వివిధ సబ్సిడీ లను వారే పొంది , కార్య కర్తలకు ఏమీ చేయక మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉన్నది అని అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారు ఎక్కడ అధికారం ఉంటే అక్కడ ఉంటారు.. ఉన్న పార్టీలో కూడా సక్కగా పనిచేయక కార్య కర్తలకు నష్టం చేసి వేరే పార్టీల నాయకులతో సత్సంబంధాలు కలిగి ఉన్న విషయం కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ నాయకులకు తెలుసన్నారు. అలాంటి వారు ఎక్కడ ఉన్నా కూడా విలువలతో పనిచేయరని అన్నారు. అందువల్ల పార్టీ కష్టకాలంలో ఉన్నపుడు ఎవరూ అయితే పని చేస్తారో వారికే పదవులు వస్తాయని, ఇదివరకు జరిగిన పొరపాట్లు జరగవు అని. కష్ట పడ్డ ,ప్రతి కార్యకర్తలకు కూడా వచ్చే రోజుల్లో అవకాశాలు ఉంటాయి అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టి ఆర్, మాజీ



మంత్రి హరీష్ రావు ఇట్టి విషయం గుర్తించి పదే పదే వచ్చే రోజుల్లో కార్యకర్తల సేవలు గుర్తిస్తమని పేర్కొంటున్నారు అని ,వచ్చే రోజుల్లో మల్లి బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి రావడం తత్యం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన 11 నెలల్లో ప్రజలు చుక్కలు చూస్తున్నారు అని ఈసారి అతిభారీ వర్షాల వల్ల పంటలు పత్తి, పెసరి మునుము, సోయా పంటలు బాగా దెబ్బ తిన్నాయని అన్నారు.పంట నష్టపరిహారం ఇవ్వక పోగా పండిన పంట ప్రభుత్వం కొనుగులు కేంద్రము ఏర్పాటు చేసి కొనకపోవడం తో పండిన పంటకు మార్కెట్లో తడిసిన ధాన్యం అని అడ్డగోలుగా కొనుగోలు చేశారు అని, మద్దతు ధర ప్రకటించి ఐదు వందల బోనస్ ఇస్తాం అని మేనిఫేస్టోలో పెర్కొని అన్ని మరిచిపోయారు. అని రైతులకు రైతు బంధు లేదు. రుణమాఫీ లేదు.. అని పేర్కొన్నారు. కళ్యాణ లక్ష్మి తులం బంగారం లేదు, మహిళలకు 2500 లేవు, ఐదు వందల సిలిండర్ అందరికీ అమలు కావడంలేదు.వృద్ధాప్య పింఛన్లు,వికలాంగుల ఫెన్షన్లు పెంచలేదు అని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలు కళాశాలలు పరిస్థితి ఘోరంగా ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ ఛైర్మెన్ ఎం శివకుమార్,మండల పార్టీ అధ్యక్షులు ఎం వెంకటేశం, మండల పార్టీ మాజీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్ పాటిల్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు బొగ్గుల జగదీశ్వర్, మండల పార్టీ నాయకులు ప్రబుపాటిల్, పెద్ద గొల్ల నారాయణ,షేక్ సోహెల్,హమీద్,కిషన్, సంగం కే గ్రామస్తులు గొల్ల విష్ణు,గోపాల్, పాండు, గొల్ల శివన్న,విఠల్, తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి తీరుపై మండిపడ్డ టీపీసీసీ ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్

### దళిత బంధు పేరిట దగా చేసిన బీఆర్ఎస్

### దళితులకు అన్యాయం చేసిన మోసగాళ్ళు హరీష్ రావు కౌశిక్ రెడ్డి

### దళిత బంధు నిధులు దారి మళ్లించింది వాస్తవం కాదా

### ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు కౌశిక్ రెడ్డికి తెలిసే అంతా జరిగింది

### దళిత బంధు పథకాన్ని పాకెట్ మనీ లా వాడుకున్న బీఆర్ఎస్ నాయకులు

### ఎమ్మెల్సీగా అధికార పార్టీలో ఉన్నప్పుడు ఎందుకు టెంట్ వేసుకొని సమస్య పరిష్కరించలేదు

### మతి భ్రమించి మాట్లాడుతున్న కౌశిక్ రెడ్డి బతుకంతా వివాదాలే

జన సముద్రం న్యూస్: (కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 7 ) దళిత బంధు పేరిట దగా చేసింది ముమ్మాటికీ బీఆర్ఎస్ నాయకులే అని టీపీసీసీ ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ అన్నారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత బంధు నిధులు ఫ్రీజింగ్ చేసి ఆ నిధులను దారి మళ్లించింది అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమే అని ఈ విషయం అప్పుడు ఎమ్మెల్సీగా ఉన్న కౌశిక్ రెడ్డికి తెలుసని దానిని కప్పిపుచ్చి ఎన్నికలలో లబ్ధి పొందేందుకు తనను గెలిపిస్తేనే రెండో విడత వస్తుంది అని మభ్యపెట్టి ఓట్లు దండుకున్నాడు తీరా గెలిచాక ముఖం చాటేసి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఉన్న సమస్యలను గాలికి వదిలేసి కెసిఆర్ కేటీఆర్ మెప్పు పొందేందుకు పూటకో మాట



మాట్లాడుతూ అవాకులు చెవాకులు పేలుతూ నోటికి ఏది వస్తే అది మాట్లాడుతూ పబ్బం గడుపుకుంటున్నాడు అన్నారు అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు దళిత బంధు పేరిట భారీ కుంభకోణం చేశారని ఎవరెవరు ఎంత దోచుకున్నారో పక్కా ఆధారాలతో బయటపెడతాం అన్నారు ఈ విషయం పై విచారణ జరిపించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని దళితుల పొట్ట కొట్టి డబ్బులు దండుకున్న ప్రతి ఒక్క నాయకుడి బండారం బయట పెడతాం అన్నారు దళిత బంధు పేరిట రాజకీయాలు చేస్తుంది నువ్వు ఎమ్మెల్సీగా అధికార పార్టీలో ఉన్న నువ్వు అప్పుడు ఎందుకు టెంట్ వేసుకొని సమస్య పరిష్కరించలేదు ప్రభుత్వం దృష్టికి ఎందుకు తీసుకు వెళ్ళలేదని హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి వొడితల ప్రణవ్ గారు విశేష కృషి చేస్తున్నారు అది జీర్ణించుకోలేక కేసీఆర్ కేటీఆర్ కు బానిసగా మారి నోటికి వచ్చినట్టు కౌశిక్ రెడ్డి మొరుగుతున్నాడు అని మండి పడ్డారు దళిత బంధు విషయం పై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారిస్తుందని తప్పకుండా దళితులకు న్యాయం చేస్తుంది పేద బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది ఎవరు అయోమయానికి గురి కావద్దని విజ్ఞప్తి చేశారు

## నేడు సీఎం రేవంత్ రెడ్డి మూసిపాదయాత్ర జయప్రదం చేయండి

### ఉమ్మడి నల్గొండ జిల్లామాజీ డిసిసి అధ్యక్షులు టెస్కో ఆప్కో డైరెక్టర్ గర్దాస్ బాలయ్య



జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:ఽ-బడుగు బలహీన వర్గాల పేదల మైనార్టీల ఆశాజ్యోతి రాష్ట్ర అభివృద్ధి ప్రదాత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా తెలంగాణ ప్రజల ఇలవేల్పు అయినా శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి సందర్శనార్థం నేడు యాదాద్రి జిల్లాకు రానున్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాకతో అన్ని ప్రభుత్వ అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా మూసి ప్రక్షాళన నిర్ణయం తీసుకున్న మూసి సుందరీకరణ లో భాగంగా భువనగిరి మండలంలోని మూసి పరివాహక ప్రాంతాలలోని గ్రామాలలో రైతులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి భారీ పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా మాజీ డిసిసి అధ్యక్షుడు టేస్కో ఆప్ డైరెక్టర్గర్దాస్ బాలయ్య జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి తో మాట్లాడుతూ ముందుగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి తొలిసారిగా భువనగిరి నియోజకవర్గం లో ప్రజా సమస్యలపై పాదయాత్ర చేయడం ఈ ప్రాంత అభివృద్ధి మరింత వేగంగా జరుగనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆలోచన విధానాలు దేశ ప్రజల సామాజిక అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారనిఅన్నారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కుల గణన దేశంలోనే మోడల్ తెలంగాణగా మారనున్నదని తెలిపారు. ఆరు దశాబ్దాల పైగా మూసి పరివాహ ప్రాంతంలోని రైతులు ప్రజలు మూసి కాలుష్యంతో భూమి నీరు వాయువు కలుషితమై ఈ ప్రాంత ప్రజలు దుర్భర పరిస్థితిని అనుభవిస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సుందరీ కరణ చేయడం ద్వారా ఈ ప్రాంతము దేశంలోనే నెంబర్ వన్ గా అభివృద్ధి చెందనున్నదని మూసి సుందర్ సుందరి కరణ ప్రాజెక్టుకు చేస్తున్న కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ఈ ప్రాంత ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. నేడు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనే పాదయాత్రకు తెలంగాణ నలుమూలల నుండి వేలాదిమంది రైతులు కార్యకర్తలు నాయకులు పాల్గొని విజయవంతం చేయనున్నట్లు తెలిపారు.



## నూతన ఎలక్ట్రిక్ లైన్ షిఫ్టింగ్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.07,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరికి కాంగ్రెస్ ప్రభుత్వం రాక తర్వాత మహర్దశ వచ్చిందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.నూతన ఎలక్ట్రిక్ లైన్ షిఫ్టింగ్ పనులను గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు.గత ప్రభుత్వాలు విస్మరించిన అభివృద్ధి కార్యక్రమం ప్రజా ప్రభుత్వంలో నిధులు మంజూరయ్యాయని,భువనగిరి సుందరీకరణ,ఆధునీకరణ విషయంలో రాజీ పడేది లేదని రెండు నెలల్లోగా పనులను పూర్తి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,పిసిసి డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,కౌన్సిలర్ ఈరపాక నరసింహ,జిల్లా కాంగ్రెస్ నాయకులు బెండే శ్రీకాంత్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు బర్రె నరేష్,అవేస్ చిస్తీ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ప్రజా ఆరోగ్యానికి పెద్దపిట -: ఎమ్మెల్యే బొజ్జు

జన్నార్ రిపోర్టర్ జన సముద్రం న్యూస్ నవంబర్ 7



రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి పెద్దపిట వేస్తోందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వేడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు.గురువారం జన్నారం మండలంలోని ధర్మారం గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న నూతన ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు.ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకోని నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ దవాఖానాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందేలా ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యశాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పెద్ద ఎత్తున భక్తుల ప్రత్యేక పూజలు

### సుధీర ప్రాంతాల నుండి తరలివస్తున్న భక్తులు

### ఆలయ నిర్మాణంలో భక్తులు భాగస్వామ్యం కావాలని పిలుపు.



చిగురుమామిడి(జనసముద్రం న్యూస్ ప్రతినిధి):కోరిన కోరికలు తీరుస్తూ కొంగు బంగారంగా వెలిగొందుతు న్నటు వంటి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి గ్రామ శివారులోని శ్రీస్వయంభు పామ్ బండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రం గురువారం భక్తులతో కిటకిటలాడింది .శ్రీపంచ ముఖ ఆంజనేయ స్వామి వారికి,శ్రీవల్లి దేవసేన సమేత సుబ్ర హ్మణ్యేశ్వర స్వామికి శ్రీశ్రీశ్రీ గురూజీ ఉమేష్ స్వామి చేతుల మీదుగా అత్యంత వైభవపేతంగా పూజాది కార్యక్ర మాలు నిర్వహించారు.పెద్ద ఎత్తున హాజరైన భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణంలో భక్తులు భాగస్వామ్యం కావాలని,భక్తులు తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఆలయ నిర్మాణం పనులు 80శాతం పూర్తయ్యాయని స్వామివారి భక్తులు సహకరిస్తే త్వరలోనే విగ్రహ ప్రతిష్ట జరుగుతుందని చెప్పారు.మరో కొండగట్టుగా దినదిన అభివృద్ధి చెందుతున్న పామ్ బండ శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణంలో భక్తులు భాగస్వామ్యం అయి జన్మధాన్యం చేసుకోవాలన్నారు.ఈ పూజ కార్యక్రమంలో కరీంనగర్,సిద్ధిపేట,హుస్నాబాద్, హైదరాబాద్, మానకొండూర్, వరంగల్, పెద్దపల్లి సుధీర ప్రాంతాల నుండి భక్తులు షష్టి పూజలో పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

శుక్రవారం 08,నవంబర్,2024

# సీఎంఆర్ఎఫ్ పథకం పేదలకు వరం : ఖానాపూర్ ఎమ్మెల్యే

## ఆదివాసీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

జన్నారంరిపోర్టర్ జనసముద్రం న్యూస్ నవంబర్ 7 మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని పేదలకు సీఎంఆర్ఎఫ్ పథకం సంజీవిని లాంటిదని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం జన్నారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో 10లక్షల 40వేల 500 రూపాయల విలువ గల 50 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.

సీఎంఆర్ఎఫ్ పథకం వల్ల పేదలకు ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు.ఆపద సమయంలో సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి పథకం ద్వారా రోగి ఆపరేషన్ కు అయ్యే ఖర్చును వెంటనే మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ పథకం వల్ల పేద ప్రజలకు ఆర్థికంగా ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ గిరిజనుల సంక్షేమానికి ప్రత్యేక కృషి చేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.జన్నారంమండలంలోనిఎంపీడీఓ కార్యాలయంలో 1లక్ష 95వేలు విలువ గల 13 దండారి ఉత్సవాల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఆదివాసులు



అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ దండారి అని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం దండారి ఉత్సవాల నిర్వహణకు ప్రతి దండారికి 15వేల రూపాయల చొప్పున అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దండారి ఉత్సవాలకు 1కోటి 50 లక్షలు మంజూరు చేసిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధగ్రామాలపటేళ్లు,తదితరులుపాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి మూసి పాదయాత్రకు భారీగా తరలి రాన్నున రైతులు



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:

ఆరు దశాబ్దాలు పైగా భువనగిరి నియోజకవర్గంలోని మూసి పరివాహ ప్రాంతాల రైతుల కాలుష్య నివారణ చర్యలు గత పాలకులు పట్టించుకోలేదని సీఎంరేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి బాధ్యతలు చేపట్టిన మొదటి సంవత్సరంలోనే మూసి పక్షాలకు అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ఈ ప్రాంత ప్రజల తరపున కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరంలో బోనగిరి నియోజకవర్గంలోని బో ల్లపల్లి ,సంగెం ,నాగారం ,తదితర గ్రామాలలో మూసి పరివాహ ప్రాంతాల్లో చైతన్య యాత్ర పాదయాత్ర నిర్వహించనున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామాంజనేయులు గౌడ్ జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధితో మాట్లాడుతూ ముందుగా సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పాదయాత్రకు ఖమ్మం నల్గొండ జిల్లాలతోపాటు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుండి సీఎం సభకు తరలిరానున్నారని

తెలిపారు. భువనగిరి నియోజకవర్గం నుండి సీఎం పాదయాత్రకు భారీ ఎత్తున భారీ ఎత్తున రైతులు తరలి రానున్నట్లు తెలిపారు. మూసి ప్రక్షాళన తో తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్ గా మారుతుందని అన్నారు .ఏఐసిసి మాజీ అధ్యక్షుడు పార్లమెంట్ కాంగ్రెస్ ప్రతి పక్షా నేత రాహుల్ గాంధీ ఆలోచన విధానాల ను దేశంలో సామాజిక బాధ్యత, అభివృద్ధి, సంక్షేమం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. పాదయాత్రకు పార్టీ శ్రేణులు రైతులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఖేడ్ లో 10 వ తేదీ టీవైజెఫ్ జర్నలిస్టుల సమావేశం

## ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఎంపీ

జనసముద్రం న్యూస్ నవంబర్ 7 సంగారెడ్డి జిల్లా: నారాయణఖేడ్ పట్టణంలో నీ బృందావన క్యాంటీన్లో ఈనెల 10న టి వై జె ఎఫ్ జర్నలిస్టుల సమావేశం నిర్వహిస్తున్నట్లు డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ ఇబ్రహీం ,మరియు ఫయాజ్ తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ సురేష్ షెట్కర్ ఎమ్మెల్యే డా.పి.సంజీవరెడ్డి టీ వై జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తనుగుల జితేందర్ రావు హాజరవుతున్నట్లు తెలిపారు కావున నియోజకవర్గంలోని జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం

జనసముద్రం న్యూస్ నవంబర్ 7 భీమారం: తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు నమోదు చేసుకోవాలని అలాగే మృతి చెందిన ఓట్ల తొలగింపు తప్పుల సవరణ ఇతర ప్రాంతాలకు ఓటు మార్చుకునేఅవకాశం కల్పించినట్టు ఈనెల 910వ తేదీలలో బూత్ స్థాయిలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ప్రజలు దీనిని వినియోగించుకోవాలనిభీమారం ఎమ్మార్వో సదానందం తెలియజేశారు

# బలిజపల్లె గ్రామదేవత సపలమ్మ ను దర్శించుకున్న సుగవాసి ప్రసాద్ బాబు





చిన్నమండెం జనసముద్రం న్యూస్

రాయచోటి నియోజకవర్గం చిన్నమండం బలిజపల్లె గురువారం సాయంత్రం రాయచోటి నియోజకవర్గం లిచిన్నమండం మండలం కేంద్రంలోని బలిజపల్లెలో దశాబ్దాల చరిత్ర కలిగిన సపలమ్మ గ్రామదేవత దగ్గర జరిగే కోళ్ల దేవర మహోత్సవ కార్యక్రమానికి గ్రామ పెద్దలు ఆహ్వానం మేరకు రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలుచేసికార్యక్రమాన్నిప్రారంభించార ఈకార్యక్రమంలో టీడీపీనాయకులుశంకర,మలిరెడ్డి,సిద్దయ్య,జనార్ధన,నరసింహులు,బాలాజీ,శివ,నాగభూషణ,వెంకటరమణ,కరుణాకర్ వేణుగోపాల్, లక్ష్మిరెడ్డి,నాగరాజ, జయన్న, ఉత్తన్న, వెంకటస్వామి,కృష్ణారెడ్డి,వేణు,శ్రీనివాసులు,వెంకటరమణ, బాల, రాంప్రసాద్ నాయుడు, చంద్రయ్య నాయుడు,, తోహిద్ ఖాన్, తాజుద్దీన్ ఖాన్.సైఫులా ఖాన్.తంజీర్ ఖాన్.షాబుద్దీన్ ఖాన్.వాజీద్ ఖాన్,బడిశెట్టి రవి, మనోహర్ ,తదితరులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో దేశానికే తెలంగాణ రోల్ మోడల్

- ప్రపంచ దేశాల సరసన రాష్ట్రం
- ముఖ్యమంత్రి కృషి, పట్టుదలతో తెలంగాణ అన్నిరంగాల్లో అభివృద్ధి
- కాంగ్రెస్ కు ప్రజలంతా అండగా ఉండాలి..
- సీఎం రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 7) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి అన్నిరంగాల్లో రోల్ మోడల్ గా నిలుస్తున్నదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్య మంత్రి నిరంతరం పట్టుదలతో కృషి చేస్తున్నారని చెప్పారు.

గురువారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలకులు అప్పుల కుప్పగా మార్చిన తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు పెట్టిస్తున్న ఘనత రేవంత్ రెడ్డి కే దక్కుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమంతో పాటు రైతుల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నారని పేర్కొన్నారు.

హైదరాబాద్ నగరాన్ని ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దేందుకు ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకొని ముందుకు సాగుతున్నారని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా క్రీడారంగం మరింత మెరుగుపరిచేందుకు స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ నెలకొల్పుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో కమ్ముకున్న చీకట్లను పారద్రోలి రాష్ట్రంలో వెలుగులు నింపుతున్న మహనీయుడు రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని, వారి సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో గత 10 ఏళ్లలో కేవలం 12 వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేసిందని విమర్శించారు. అన్నివర్గాల ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం ఎనిమిది నెలల కాలంలోనే 22 లక్షల 22,000 మందికి రుణమాఫీ చేశారని తెలిపారు. దీంతో వ్యవసాయాన్ని రైతులు పండుగలా చేసు కుంటున్నారని చెప్పారు. రైతులు రాజులుగా బతుకుతున్నారని, ఇది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషివల్ల సాధ్యమైందని పేర్కొన్నారు. కేవలం 25 రోజుల్లోనే 18 వేల కోట్ల రుణమాఫీ చేయడం దేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగలేదని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వం ఘనత అని వెలిచాల రాజేందర్ రావు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ప్రజాసేవలోనే నిమగ్నం కావాలని, తెలంగాణ రాష్ట్రాన్ని మరింత ప్రగతి పథాన ముందుకు తీసుకెళ్లాలని రాజేందర్ రావు ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వెలిచాల రాజేందర్ రావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# మండల పరిధిలో ప్రభుత్వ పథకాల అమలు వేగవంతం చేయాలి

- విధుల నిర్వహణలో నిర్లిప్తత, అలసత్వం పనికిరాదు
- మంజూరైన ప్రతి ఇంటిని జియో ట్యాగింగ్ పూర్తి చేయాలి
- కలికిరి, సంబేపల్లి మండలాలలో సుడిగాలి పర్యటన చేసిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



, సంబేపల్లిన్యూస్,జనసముద్రం నవంబరు 7: మండల పరిధిలో ప్రభుత్వ పథకాల అమలు వేగవంతం చేయాలి. విధుల నిర్వహణలో నిర్లిప్తత, అలసత్వం పనికిరాదని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలికిరి, సంబేపల్లె మండలాలలో కలెక్టర్ సుడిగాలి పర్యటన చేసి వివిధ పథకాల అమలు తీరును పరిశీలించారు.

ఇందులో భాగంగా కలికిరి సంబేపల్లి ఎంపీడీవో కార్యాలయాలలో... పి జి ఆర్ ఎస్, అపార్ ఐడి జారీ, గృహ నిర్మాణ ప్రగతి, నవశకం పోర్టల్ లో బ్యాంక్ అకౌంట్ ఆధార్ లింకేజీ, స్కిల్ సెన్సస్ తదితరాలలో తాసిల్దార్, ఎంపీడీవో, మండల సర్వేయర్లు, వీఆర్వో, ఎంఈఓ, హౌసింగ్ ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీలు తదితరులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా పిజిఆర్ఎస్ దరఖాస్తులు ఎన్ని వచ్చాయి, పరిష్కరించినవి ఎన్ని, ఇంకను పరిష్కారం చేయాల్సినవి ఎన్ని, పెండింగ్ ఉండడానికి గల కారణాలు ఏమిటి, వాటిని ఎప్పటిలోగా పరిష్కరించాలి, తీసుకున్న చర్యలు తదితరాలపై తాసిల్దారు, వీఆర్వోలతో సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. ప్రతి దరఖాస్తును వేగవంతంగా, నాణ్యతగా పరిష్కరించాలని తెలిపారు.

అపార్ ఐడి ప్రగతి పై సమీక్షించారు. ఐడి క్రియేట్ చేయడంలో జాప్యం చేయరాదని చెప్పారు. వీఆర్వో, పంచాయతీ సెక్రెటరీ ప్రతి పాఠశాలను సందర్శించి, బర్త్ సర్టిఫికెట్లు లేనివారికి నా అవైలబిలిటీ సర్టిఫికెట్ ఇచ్చి లేట్ బర్త్ సర్టిఫికెట్ జారీ చేయాలని, అనంతరం విద్యార్థుల ఆధార్ అప్డేషన్ కొరకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

హౌసింగ్ కు సంబంధించి లేఅవుట్ వారీగా దశల వారి ప్రగతిపై మండల ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష చేశారు. తుది దశలో ఉన్న ఇండ్లను వెంటనే పూర్తి చేయాలన్నారు. అలాగే బిఎల్, ఆర్ఎల్ దశల ప్రగతిని సమీక్షించారు. ఇల్లు పూర్తి చేసుకోవడానికి ఎవరికైనా డబ్బులు అవసరం ఉంటే డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేయించాలని ఏపీఎంకు సూచించారు. బిఎల్ నుంచి ఆర్ఎల్ వరకు నిర్మాణంలో ఉన్న ప్రతి లబ్ధిదారు ఇంటికి వెళ్లి నిర్మాణం పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఇప్పటికే ఇండ్లు ఉన్నవారికి ఎవరికైనా పట్టా ఇచ్చి ఉంటే రద్దు చేయాలని తాసిల్దార్ను ఆదేశించారు. ఇండ్ల నిర్మాణ ప్రగతి పై ప్రతిరోజు హౌసింగ్ సిబ్బందితో సమీక్ష చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. మంజూరైన ప్రతి ఇంటిని మూడు రోజుల్లోపు జియో ట్యాగింగ్ చేయాలని సూచించారు. సిటిజన్ చార్ట్ మేరకు రెవిన్యూ సర్వీసులను నిర్ణీత కాలపరిమితిలోగా పారదర్శకంగా అందజేయాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం వివిధ అంశాల్లో పలు సూచనలు జారీ చేశారు.

**హౌసింగ్ లేఅవుట్ సందర్శించిన కలెక్టర్**

కలికిరీ రెడ్డివారిపల్లి 1 లేఔట్ ను కలెక్టర్ అధికారులతో సందర్శించి నిర్మాణంలో ఉన్న ఇండ్లను పరిశీలించారు. సదరు లేఔట్ లో ఎన్ని ఇండ్లు ఉన్నాయి, ప్రగతిలో ఉన్న వాటి సంఖ్య ఎంత అని మండల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ను కలెక్టర్ ప్రశ్నించగా... లేఅవుట్లో 203 ఇల్లు మంజూరు అయ్యాయని, 120 ఇళ్ళు ప్రగతిలో ఉన్నవని, మిగిలినవి కూడా వివిధ దశలో ఉన్నట్లు కలెక్టర్కు వివరించారు. తుది దశలో ఉన్న ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయించాలని సూచించారు.

**అంగన్వాడీ ప్రీస్కూల్ సందర్శించిన కలెక్టర్**

సంబేపల్లి అంగన్వాడి ప్రీ స్కూల్ ను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అటెండెన్స్ పరిశీలించారు. ఎంతమంది పిల్లలు ఉన్నారు, హాజరు శాతం ఎంత, సరిగా హాజరు కాని వారి గురించి కారణాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి స్కూల్ ను మరింత మెరుగుగా నిర్వహించాలని టీచర్లు, ఆయాలు, సూపర్వైజర్ కు సూచించారు.

సంబేపల్లి ప్రకాష్ నగర్ కాలనీలో ఒకే పట్టాను ఇరువురు వ్యక్తులకు ఇచ్చిన అంశంలో... స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి రికార్డులను, స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. రికార్డుల్లో ఉన్న ఆధారాల మేరకు లబ్ధిదారుకు ప్రభుత్వం మంజూరు చేసిన ఆరు సెంట్లు స్థలాన్ని మక్కాగా కొలతలు వేసి అందజేయాలని, మరొక వ్యక్తికి అర్హతను బట్టి వేరే ప్రాంతంలో ఇంటి పట్టా మంజూరుకు సిఫారసు చేయాలని అధికారులు కలెక్టర్ సూచించారు.

ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని రక్షణ ఏర్పాటు చేయండి

సంబేపల్లి మండలంలోని మూటకట్ల రెవెన్యూ గ్రామం సర్వే నెంబర్ 467లో 40 సెంట్లు ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతోందని గ్రామస్తుల ఫిర్యాదు మేరకు... సదరు స్థలాన్ని కలెక్టర్ క్షేత్రస్థాయికి వెళ్లి స్వయంగా పరిశీలించారు. రికార్డులను పరిశీలించారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని వెంటనే స్వాధీనం చేసుకొని, రక్షణ ఏర్పాటు చేసి, హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని తాసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. ఎవరైనా ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా... మండలంలోని ఎర్రగుంట్ల గ్రామం లో హైవే నుంచి కేజీబీవీ స్కూల్ అంబేద్కర్ గురుకుల పాఠశాల వరకు 287 మీటర్ల మేర నిర్మించిన సిసి రోడ్డు ను కలెక్టర్ పరిశీలించారు. రోడ్ల నిర్మాణం నాణ్యతలో ఎక్కడ రాజీ పడరాదని అధికారుల7కు సూచించారు. పనులన్నీ డిసెంబర్ మాసంతంలోగా పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మదనపల్లి, రాయచోటి ఆర్డీవోలు రాఘవేంద్ర, శ్రీనివాస్, హౌసింగ్, డ్వామా పీడీలు శివయ్య, వెంకటరత్నం, డిపిఓ బలరామిరెడ్డి, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, ఎంఈఓ లు, హౌసింగ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వీఆర్వోలు, పంచాయతీ సెక్రటరీలు, మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదులో మన రాజంపేట నియోజకవర్గం ప్రథమ స్థానం లో నిలపాలి:- సుగవాసి

## టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సుగవాసి బాల సుబ్రహ్మణ్యం

రాజంపేట జనసముద్రం న్యూస్

సుగవాసి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సభ్యత్వం పొందిన కార్యకర్తకు ఇన్సూరెన్స్ ద్వారా ఐదు లక్షల రూపాయల చెక్కును అందజేస్తుంది. అలాగే రాష్ట్రంలోనే మన రాజంపేట నియోజకవర్గంలో టీడీపీ సభ్యత్వన్ని ఎక్కువ మంది కార్యకర్తలకు ఇప్పించి ప్రథమ స్థానంలో నిలపాలని మాట్లాడడం జరిగింది.అలాగే వంద రూపాయల సభ్యత్వానికి అయిదు లక్షల ఇన్సూరెన్స్ టీడీపీ సభ్యత్వం తీసుకుంటే మీ కుటుంబానికి అండగా ఉంటుంది. మన కుటుంబాల కోసం మన సీఎం గారు అలోచించి 2లక్షలు ఉన్న భీమను 5లక్షలకు పెంచి మన పాలిట దేవుడయ్యారు అని రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ " గౌరవ శ్రీ సుగవాసి బాల సుబ్రహ్మణ్యం" మాట్లాడారు.





లిఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు లక్ష్మి నారాయణ, గీతాంజలి రమణ, దగ్గుపాటి రవి, దగ్గుపాటి బ్రహ్మయ్య, రామ నర్సింహులు, వెంకటయ్య, కిషోర్, జగదీష్, నరసింహ, రవి, రాజశేఖర్, సంజీవరావు, శామీర్ భాష, రమణ, నరసింహులు, శ్రీలత, రమాదేవి, శాంత కుమారి, సరస్వతి, విజయ, మరియు కూచివారిపల్లి గ్రామ ప్రజలు, మహిళలు మరియు టీడీపీ, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# బదిలీలతో పోలీస్ అధికారులలో మనోస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారు.

**- ఎన్నికల హామీల అమలులో విఫలమై.. కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటున్న కూటమి ప్రభుత్వం: వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి**
**- నియంతలా చంద్రబాబు పాలన: వైఎస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర నాథ రెడ్డి**



రాయచోటి వైయస్సార్ కార్యాలయం
–జనసముద్రం దినపత్రిక నవంబర్ 7

రాయచోటిలోని వైఎస్ఆర్ సిపి జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తిన గడికోట, ఆకేపాటి లు...ఎన్నికల హామీల అమలులో విఫలమైన కూటమి ప్రభుత్వం వాటిని ప్రశ్నించిన వారిపై కక్ష సాధింపు చర్యలకు కూటమి ప్రభుత్వం పాల్పడుతోందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం రాయచోటి పట్టణంలోని వైఎస్ఆర్ సిపి జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో గడికోట శ్రీకాంత్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎంఎల్ఏ ఆకేపాటి అమరనాథరెడ్డి లు కూటమి ప్రభుత్వ తీరును ఎండగట్టారు.

**గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ...**

రాజకీయాలలో అధికారంలో ఉన్నా , ప్రతిపక్షంలో వున్నా విలువలను తాము పాటించామన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలోని పరిస్థితులను చూస్తుంటే చాలా బాధేస్తుందన్నారు. వైఎస్ఆర్ సిపి సోషియల్ మీడియాను చెడుగుడు ఆడుతామని బెదిరిస్తుండడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. సోషియల్ మీడియా వారిని అక్రమ కేసులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. ప్రతి పక్ష పార్టీల అంతు చూస్తామని బెదిరిస్తున్నారన్నారు. పోలీసులు సివిల్ డ్రస్సెస్ లలో అర్ధరాత్రి వేళల్లో సోషియల్ మీడియా వారి ఇళ్లకు వెళ్లి వారి కుటుంభ సభ్యులను సైతం భయభ్రాంతులకు గురిచేసి, సోషియల్ మీడియా వారిని అక్రమంగా తీసుకెళ్లుచున్నారన్నారు. ప్రజా స్వామ్యంలో తప్పు చేయని వారిని ఎవరినీ ఏమీ చేయలేరన్నారు. తాముకూడాతప్పునుప్రోత్సహించమన్నారు. మహిళలనువ్యక్తిగతంగా విమర్శించకూడదని, అవా స్తవాలను ప్రచారం చేయకూడదని తమ పార్టీ సోషియల్‌మీడియావారికికూడా సూచించిందన్నారు. పోలీసుల నైతిక స్థైర్యం ను దెబ్బతీస్తున్న కూటమి ప్రభుత్వం...

పోలీసుల నైతిక స్థైర్యంను కూటమి ప్రభుత్వ పెద్దలు దెబ్బతీస్తున్నారన్నారు. రాజకీయాలకు, పోలీసులకు ముడి పెట్టకూడదన్నారు. ఐపిఎస్ అధికారుల మనోభావాలు దెబ్బతినేలా బదిలీలు చేయడం సరికాదన్నారు. ఈ పాలనలో పసిపిల్లలు, మహిళలు అత్యాచారాలకు అధికంగా గురవుతున్నా పటిష్ట చర్యలపై దృష్టి సారించకుండా , వైఎస్ఆర్ సిపి సోషియల్ మీడియా వారిపై అక్రమ కేసులు పెట్టేందుకు శ్రద్ధ చూపిస్తుండడం దుర్మార్గమన్నారు. వారికి వత్తాసు పలకని పోలీసు అధికారులను సస్పెండ్ చేయడం, బదిలీలు చేయడం పరిపాటిగా మారిందన్నారు. ఇలా జరిగితే లా అండ్ ఆర్డర్ దెబ్బతింటుందన్నారు. ప్రతిపక్షాన్ని ఇబ్బందులకు గురి చేయాలని కుట్రలు పన్నితే అన్ని వర్గాల ప్రజల్లోనే ఆందోళన మొదలయి, రాష్ట్రం అల్లకల్లోల్లం అవుతుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని అభాసుపాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.

**సూపర్ సిక్స్ హామీలను అమలు చేయండి...**

క్యాబినెట్ సమావేశంలో 2014–2019 సంవత్సరాలలో టి డి పి హయాంలో చేపట్టిన నీరు చెట్టు పనులకు సంబంధించి బిల్లుల మంజూరుకు ఆమోదం తెలిపారన్నారు. ప్రభుత్వోద్యుగుల డిఏ, పి ఆర్ సి ల గురించి కూటమి ప్రభుత్వం మాట్లాడక పోవడం దారుణమన్నారు. విద్యార్థులకు అమ్మఒడి, ఫీజు రీయంబర్స్ మెంట్ లను అందివ్వక ఇబ్బందుల పాలు చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ప్రభుత్వ పాఠశాలలో మిగిలిన నాడు నేడు పనులను పూర్తి చేయడం లేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా మహిళలకు నెలకు రూ 1500 ఇస్తామన్న హామీపైన, 50 ఏళ్ళు పైబడిన వారికి పెన్షన్, రైతులకు పెట్టుబడి నిధి తదితర హామీల గురించి ఆలోచన చేయడం లేదన్నారు. ప్రశ్నించే వారిని భయ భ్రాంతులకు గురిచేస్తున్నారని శ్రీకాంత్ రెడ్డి మండిపడ్డారు. రాయచోటి నియోజక వర్గంలోని గాలివీడు మండలం అరవీడు గ్రామానికి చెందిన సోషియల్ మీడియా కు చెందిన కె హనుమంత్ రెడ్డి ని అరెస్ట్ చేసారన్నారు. అదుపులోకి తీసుకున్న హనుమంత రెడ్డి ఎక్కడున్నారని పోలీసులను అడుగుతున్నా సమాధానం చెప్పడం లేదన్నారు. వెంటనే అతనిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

వైఎస్ఆర్ సిపి సోషియల్ మీడియాను టెర్రరిస్టుల్లా చూస్తూ అణగ తొక్కుతున్నారు: ఆకేపాటి అమరనాధ రెడ్డి వైఎస్ఆర్ సిపి సోషియల్ మీడియాను టెర్రరిస్టుల్లా చూస్తూఅణగతొక్కుతున్నారని వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాజంపేట ఎంఎల్ఏ ఆకేపాటి అమరనాధ రెడ్డి ధ్వజమెత్తారు. ఎన్నికలలో చంద్రబాబు బూటకపు హామీలు ఇచ్చి పబ్బం గడుపుకుని అధికారం లోకి వచ్చి ఆరు మాసాలవుతున్నా ఇచ్చిన హామీల అమలుకు కృషి చేయడం లేదన్నారు. తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే ఎంతమందికి రూ 15 వేలు చొప్పున ఇస్తామని చెప్పారే కానీ హామీ అమలుకు కృషి చేయడం లేదన్నారు.

డైవర్షన్ పాలిటిక్స్ చంద్రబాబుకే చెల్లు...

చంద్రబాబు తన పాలనలో ప్రజలకు మేలు చేయకపోగా, గత ప్రభుత్వం పై నిందలు వేస్తున్నారన్నారు. విజయవాడ వరదల సమయంలో ప్రకాశం బ్యారీజీని బోట్లు గుద్దాయని, ఇటీవల తిరుమలలడ్డూ కల్తీ జరిగిందంటూ దుష్ప్రచారాలకు తెరలేపారన్నారు. ప్రభుత్వంపైన ప్రధాన సమస్యలు వచ్చినప్పుడు ఈ విధంగా ప్రజల దృష్టిని చంద్రబాబు వేరే అంశాలపై మరల్చే విధంలో సిద్ధహస్తుడన్నారు. చంద్రబాబునాయుడు నియంతలా పాలన కొనసాగిస్తున్నారన్నారు. గతంలో వైఎస్ఆర్ సిపి అధినేత వైఎస్ జగన్ పైన, వారి కుటుంభ సభ్యులపైన టి డి పి సోషియల్ మీడియా అసభ్యకరంగా పోస్టులు పెడితే ఆనాడు చంద్రబాబు ఏమి మాట్లాడలేదన్నారు. నేడు టి డి పి వారిపై వైఎస్ఆర్ సిపి సోషియల్ మీడియా అసభ్యకర పోస్టులు పెట్టారన్న నెపంతో అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. కడపలో తమ పార్టీ సోషియల్ మీడియా వ్యక్తికి నోటీసులు అందించి వదిలేసారన్న నెపంతో ఒక ఎస్ పి నే నిన్న బదిలీ చేయడం, ఒక సిఐ ని సస్పెండ్ చేశారన్నారు. దుర్మార్గమైన ఆలోచనలతో చంద్రబాబు పాలన కొనసాగిస్తు న్నారన్నారు. చంద్రబాబు నిరంకుశ పాలనపై అన్ని వర్గాల ప్రజలు రోడ్లు మీదకు వచ్చే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. వామపక్ష పార్టీలు కూడా ప్రభుత్వంపై పోరాడేందుకు సిద్ధమవుచున్నారన్నారు. వైఎస్ఆర్ సిపి శ్రేణులకు, సోషియల్ మీడియాకు ఎల్లవేళలా తోడుగా..వైఎస్ఆర్ సిపి శ్రేణులకు, సోషియల్ మీడియాకు ఎల్లవేళలా తోడుగా పార్టీ అండగా ఉంటుందన్నారు. వైఎస్ఆర్ సిపి ఎంఎల్ఏ లు, ఎంపీ లు, ఇతర ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు ముందుండి ఆందోళనలు చేపడతామని, అరెస్టులు చేసినా వెనుకాడమని అమరనాథ రెడ్డి పేర్కొన్నారు.

# బీబీనగర్ పోలీస్ స్టేషన్ సందర్శించిన సీపీ సుధీర్ బాబు

యాదాద్రి భువనగిరి జిల్లా
నవంబర్.07,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు మరియు సిబ్బంది పనితీరు,సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ఈరోజుబీబీనగర్‌పోలీస్‌స్టేషన్‌సందర్శించారు .ఈసందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్,పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు,సీసీ టీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు.సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది,



ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి



తెలుసుకున్నారు.మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి,ఎస్సై రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల ఆశయ సాధనకై ఉద్యమిదాం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పిలుపు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్ర న్యూస్ నవంబర్ 7

మహబూబాబాద్ జిల్లా పరిధిలో అమరవీరుల ఆశయ సాధనకై ఉద్యమిద్దామని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ మండల వెంకన్న పిలుపునిచ్చారు. నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల సంస్మరణ సభ ల వారోత్సవంలోభాగంగాసిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యం లో కురవి మండలం బంచరాయి తండా గ్రామంలోని కామ్రేడ్ వాంకుడోత్ హచ్చు స్మారక స్తూపం వద్ద గ్రామ సీనియర్ నాయకులు భూక్య హత్య కామ్రేడ్ రుణావత్ నునవత్ లింగ్యా స్మారక స్తూపం వద్ద గ్రామ కార్యదర్శి కామ్రేడ్ బానోతు రూప్లా లు జెండాలు ఎగురవేశారు.అనంతరం జరిగిన సభకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా నాయకులు కామ్రేడ్ సామ పాపయ్య అధ్యక్షత వహించగా కామ్రేడ్ మండల వెంకన్న మాట్లాడుతూ భూమి భక్తి ముక్తి కోసం సాగుతున్న విప్లవ ఉద్యమంలో నవంబర్ మాసంలోనే అనేకమంది అమర వీరులు . రాజ్యం చేతిలో బూటకపు ఎన్కౌంటర్ పేరా, మాఫియాలు గుండాల చేతిలో, రివిజనిస్టుల , అతివాదుల చేతిలో అనేకమంది అమరులయ్యారు వారి ఆశయం పీడిత ప్రజల రాజ్యం రావాలని లక్ష్యంతో సాగుతున్న విప్లవ ఉద్యమంలో అయినా అమరులైన వారి ఆశయం తుద కంట ముందుకు తీసుకుపోతామని



స్మరించుకుంటూసంస్మరణసభలనునిర్వహిస్తున్నామని వారు అన్నారు నేటి పాలకులు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు ఊడగం కాస్తూ పేద ప్రజలను విస్మరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు దేశ సంపదను బహుళ జాతి కంపెనీలకు దారా దత్తం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వము 6 గ్యారంట్ల పేరుతో అధికారులకు వచ్చి నేటికీ సంవత్సరం పూర్తి అవుతున్న వాటి అమలుకు పూనుకోవడం లేదు ఏ పాలకవర్గ పార్టీ అయినా ప్రజల్ని వంచించి మోసం చేయడం తప్ప ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలం అవుతున్నాయని వారు విమర్శించారు. దేశంలోని విప్లవ కర పరిస్థితిలు ముందుకు వస్తున్నాయని పాలకవర్గాల నియంతృత్వమే కారణం అందుకోసం విప్లవకారులు ఐక్యతతో ప్రజా సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలావత్ లింగన్న జిల్లా, నాయకులు గుజ్జు దేవేందర్ బట్టు చైతన్య డివిజన్ నాయకులు బానోతు లచ్చిరాం గ్రామ నాయకులు హోష్లా కేస్లి సూక్య తావు భిక్రీ అనసూయ వీరన్న బిచ్చు వెంకన్న భీమాతదితరులు పాల్గొన్నారు

# కలిగిరి లేఔట్ అకస్మాత్తుగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

కలికిరి – జనసముద్రం దినపత్రిక నవంబర్, 7

కలికిరి మండలంలోని కలికిరి రెడ్డి వారి పల్లి లేఔట్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది .

ఈ లేఔట్ లో 125 ఇండ్లు మంజూరైనాయి 85 ఇండ్లు రూఫ్ లెవెల్ లో ఉన్నాయి 10 ఇండ్లు కంప్లీట్ అయినాయి , మిగిలిన ఇండ్లు పునాదుల స్థాయిలో ఆగిపోయినాయి

రేపు పెనిమిశ్రీలను అందర్నీ లేఔట్ కు పిలిపించి మండల అభివృద్ధి అధికారి మరియు ఇతర మండల స్థాయి అధికారులు అందరూ లబ్ధిదారులకు అవగాహన కల్పించి 15 రోజుల లోపల అన్ని ఇండ్లకు స్లాబులు బేపించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు .



ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శివయ్య, హౌసింగ్ సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్బంధ శిక్షణ పేరుతో టీచర్లను శిక్షించవద్దు..ఆపస్





రాయచోటి – జనసముద్రం దినపత్రిక నవంబర్ 7

ఉపాధ్యాయులను శిక్షణ పేరుతో ఈ టెక్నాలజీ యుగంలో కూడా రెసిడెన్షియల్ శిక్షణ పేరిట వారం రోజులపాటు భార్యా పిల్లలకు ,తల్లిదండ్రులకు దూరం చేసి మానసిక ఆందోళనకు గురిచేసి నిర్బంధ శిక్షణ నిర్వహించి శిక్షించవద్దని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) అన్నమయ్య జిల్లా శాఖ అధ్యక్షులు ఎం. నర్సింహులు,, ప్రధాన కార్యదర్శి కె . రమణా రెడ్డి ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఇప్పటికే టీచర్లు అత్యధిక పని భారం, అనేక యాప్ ల నిర్వహణ, రకరకాల పనులతో తీవ్ర ఒత్తిడికి గురి అవుతూ ఉంటే, మరలా స్కూల్ లీడర్ షిప్ ట్రైనింగ్, ఫౌండేషన్ లిటరసీ న్యూమరసి పేరుతో రెసిడెన్షియల్ ట్రైనింగ్ లను సుదూర ప్రాంతాలలో వారం రోజులు పాటు నిర్వహించడం సరికాదని, ఉపాధ్యాయ సంఘాలు వ్యతిరేకిస్తున్నా ఉన్నతాధికారులు ఏకపక్షంగా ప్రపంచ బ్యాంకు నిధులు ఆగిపోతాయి అని కుంటి సాకులు చెబుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కొనసాగించారని, దీనివల్ల వయసు మీద పడిన ఉపాధ్యాయులు, అనారోగ్యంతో ఉన్న ఉపాధ్యాయులు, మహిళలు రెసిడెన్షియల్ శిక్షణ కారణంగా అనేక ఇబ్బందులు పడ్డారని, చివరకు ఒక ప్రధానోపాధ్యాయుని కుటుంబం బలికావలసి వచ్చిందని, ఇకనైనా ఉన్నత అధికారులు మేల్కొని ఇలాంటి శిక్షణలకు స్వస్తి పలకాలని , అవసరమైతే ఆన్లైన్లో నిర్వహించాలని, లేదంటే మండల కేంద్రాలలో ఉపాధ్యాయులకు వీలుగా నిర్వహించాలని, ఇలాంటి శిక్షణలతో ఉపాధ్యాయులను శిక్షించడం మానుకోవాలని హితవు పలికారు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి లో లీడర్షిప్ శిక్షణలో లో మృతి చెందిన ప్రధానోపాధ్యాయులు రత్నకుమార్ గారి మరణానికి ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం పక్షాన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రత్న కుమార్ గారి మరణానికి ప్రభుత్వము మరియు విద్యాశాఖ ఉన్నతాధికారులు బాధ్యత వహించాలి అన్నారు.

# మండిపల్లి వీరాభిమాని మేస్త్రి రమణను పరామర్శించిన టిడిపి నాయకులు మౌర్య రెడ్డి

రాయచోటి, జనసముద్రం దినపత్రిక నవంబర్ 7:–

రాయచోటి పట్టణంలోని ఎన్జీవో కాలనీలో నివాసముంటున్న మండిపల్లి వీరాభిమాని మేస్త్రి రమణకు గత రెండు రోజుల క్రితం రాయచోటి రింగ్ రోడ్డు నందు కారు ప్రమాదం జరిగింది. దీంతో గురువారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామప్రసాద్ రెడ్డి గారి మేనల్లుడు టిడిపి నాయకులు మౌర్యా రెడ్డి గారు మేస్త్రి రమణ ఇంటి వద్దకు వెళ్లి ఆయనను పరామర్శించారు. మేస్త్రీ రమణకు కారు ప్రమాదంలో స్వల్ప గాయాలు కావడంతో రమణ మెరుగైన వైద్యం తీసుకొని త్వరగా గాయాల నుంచి కోలుకోవాలని ఆయనకు సూచించారు.

ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు



తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు మార్కెట్ కమిటి పాలకవర్గం ప్రమాణస్వీకారం మహోత్సవం



తొర్రూర్ డివిజన్ జనసముద్రం న్యూస్ నవంబర్ 07

మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో తొర్రూర్ పట్టణంలో తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు మార్కెట్ కమిటి పాలకవర్గం ప్రమాణస్వీకారం మహోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్యా మురళీ నాయక్ మరియు డిసిసి అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి , ఎంపీ బలరాం నాయక్ ,, స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ,, ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ గారు, వరంగల్ ఎంపీ ఖకావ్య ,... పాల్గొన్నారు, తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమంలో కొత్తగా నియమితులైన తొర్రూరు వ్యవసాయ కమిటీ చైర్మన్ గా హనుమండ్ల తిరుపతిరెడ్డి ప్రమాణస్వీకారానికి ముఖ్య అతిథులు శుభాకాంక్షలు తెలుపుతు ప్రశంసించారు...

సందర్భంగాఎమ్మెల్యే యశస్విన్ రెడ్డి మాట్లాడుతూ, “కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తోంది. రైతులకు మద్దతు ధరలతో పాటు అనేకసంక్షేమ పథకాలు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వారి జీవిత స్థాయిని మెరుగుపరుస్తోంది,” అని కొనియాడారు...

# కరీంనగర్ కళాభారతిలో పనులు పరిశీలించిన కలెక్టర్ పమేలా సత్పతి

జనసముద్రం న్యూస్:(నవంబర్ 7) హుజురాబాద్.

కరీంనగర్ జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్యాలయంలో ఉన్న కళాభారతి లో చేపడుతున్న మరమ్మతులను కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు.

కళాభారతిలో రూ.11 లక్షలతో స్టేజ్ వాల్,సౌండ్ ప్రూఫ్ ఎకోస్టిక్,రూఫ్ షీట్స్,డ్రెస్సింగ్ రూమ్,సీలింగ్, కుర్చీల మరమ్మతులు, ఎలక్ట్రికల్ వర్క్స్, మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతున్నారు.

గురువారం కలెక్టర్ ఈ పనులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఈనెల 12 సాయంత్రంలోగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.



మున్సిపల్ కమిషనర్ చాహత్ వాజ్ పాయ్,అదనపు కమిషనర్ సువార్త,మున్సిపల్ ఎస్ఈ రాజ్ కుమార్,డీఈ ఆయూబ్ ఖాన్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## భారత్ వికాస్ పరిషద్ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ కాంపిటీషన్లో గీతాంజలి హై స్కూల్ ప్రతిభ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 7

మహబూబాబాద్ పట్టణ పరిధిలో మహబూబాబాద్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొని రెండవ స్థానంలో నిలిచారు అనంతరం విద్యార్థిని విద్యార్థులను భారత్ వికాస్ సంస్థ వాళ్లు సత్కరించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ గీతాంజలి హై స్కూల్ మహబూబాబాద్ డైరెక్టర్ కె రామకృష్ణ గారు విద్యార్థిని విద్యార్దులను అభినందించి ఆటపాటలతో పాటు చదువుల్లో ముందుండాలని పిల్లల్ని ఉత్సాహంగా ఉండాలని అభినందించారు కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణారావు మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొని



విజయవంతం చేశారు

## ఏపీ నుండి తెలంగాణ కు వచ్చి కార్తీక స్నానాలు ఆచరిస్తున్నభక్తులు.





జనసముద్రంనవంబర్ 7బ్యూరో :

పుణ్యనదులలోస్నానమాచరించిశివకేశవులనుభక్తిశ్రద్ధలతో పూజించే విశేషమైన కార్తీక మాసంలో ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి నుండి గురువారం దివ్య క్షేత్రమైన భద్రాచలం వచ్చిన అనేకమంది భక్తులు పుణ్య గోదావరి నది స్నానాలు ఆచరించి గోదావరి స్నాన ఘట్టాల వద్ద గంగ పూజలు, కార్తీక దీపారాధనలు చేసి పురోహితులకు దీప దానాలు, స్వయంపాక దానాలు చేశారు. కార్తీక పూజలు చేసుకున్న భక్తులు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆయురారోగ్యాలతో అభివృద్ధి చెందాలని పురోహితులు భక్తులకు శుభాశీస్సులు అందించారు.

## హెల్పింగ్ హ్యాండ్స్ మంచిర్యాల వారి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు సైకిల్ పంపిణీ : మురిమడుగు

జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ నవంబర్ 7

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని మురిమడుగు పాఠశాల విద్యార్థులకు హెల్పింగ్ హాండ్స్ మంచిర్యాల వారి ఆధ్వర్యంలో సైకిల్ పంపిణీ చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల సౌకర్యార్థం కొరకు తుల భవిష్యత్తు కొరకు మరిన్ని సైకిళ్లను పంపించేస్తామని హెల్పింగ్ హాండ్స్ మంచిర్యాల వారు అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి అజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సైకిల్ తొక్కడం వలన విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఉంటారని, అలాగే 18 సంవత్సరాలు నిండిన పిల్లలందరూ సైకిల్ మాత్రమే ఉపయోగించాలని, పర్యావరణ కాలుష్యానికి ఎలాంటి హాని కలగదని సైకిల్ తొక్కడం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని అన్నారు. మా పాఠశాల విద్యార్థులకు సైకిల్



పంపిణీ చేసిన హెల్పింగ్ హాండ్స్ మంచిర్యాల వారికి మాపాఠశాల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈకార్యక్రమంలోపాఠశాలవిద్యార్థులుఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ల్పింగ్ హ్యాండ్స్ మంచిర్యాల వారి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు సైకిల్ పంపిణీ

జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ నవంబర్ 7

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని మురిమడుగు పాఠశాల విద్యార్థులకు హెల్పింగ్ హాండ్స్ మంచిర్యాల వారి ఆధ్వర్యంలో సైకిల్ పంపిణీ చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల సౌకర్యార్థం కొరకు తుల భవిష్యత్తు కొరకు మరిన్ని సైకిళ్లను పంపించేస్తామని హెల్పింగ్ హాండ్స్ మంచిర్యాల వారు అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి అజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సైకిల్ తొక్కడం వలన విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఉంటారని, అలాగే 18 సంవత్సరాలు నిండిన పిల్లలందరూ సైకిల్ మాత్రమే ఉపయోగించాలని, పర్యావరణ కాలుష్యానికి ఎలాంటి హాని కలగదని సైకిల్ తొక్కడం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని అన్నారు. మా పాఠశాల విద్యార్థులకు సైకిల్



పంపిణీ చేసిన హెల్పింగ్ హాండ్స్ మంచిర్యాల వారికి మాపాఠశాల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

## దుర్గా భవాని ప్రత్యేక పూజల పట్టు వస్త్రాలు కలుశాన్ని సమ్మి గౌడ్ కి అందజేసిన తాళ్ల పూసపల్లి యువత



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 7

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం తాళ్ల పూసపల్లి గ్రామం లో యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా భవాని మాతా దేవి ప్రత్యేక పూజల్లో తొమ్మిది రోజులపాటు ఉన్నటువంటి కలుశాన్ని,ప్రతిరోజు అమ్మవారి అలంకరణలో భాగంగా ఉన్న పట్టు వస్త్రాలను తాళ్లపూస పల్లి యువత సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కి గురువారం అందజేశారు.
ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ ఆ దుర్గామాత తల్లి పూజలతో వర్ధిల్లిన పట్టు వస్త్రాలు,కలుశం యంగ్ స్టార్ యూత్ నాకు అందే విధంగా చూసిన దుర్గామాతకు,యంగ్ స్టార్ యూత్ సభ్యులందరికీ నా తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు..
ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టి అశోక్,రవి,పబ్బతి ప్రశాంత్ గౌడ్,యంగ్ స్టార్ యూత్ సభ్యులు శీలం రాములు,తీగల శ్రీనివాస్,వల్లాల రాజేందర్,వల్లాల శ్రావణ్,వంగ సురేందర్, మెంచు మునేష్ తదితరులు పాల్గొన్నారు...

## కరీంనగర్ ఉజ్వల పార్కుకు వెలిచాల పార్కుగా పేరు పెట్టాలి

**- జగపతిరావు విగ్రహం ఏర్పాటుకు 20 గుంటల స్థలం కేటాయించాలి..**

**- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ నేతల వినతి**

(కరీంనగర్ జనసముద్రం న్యూస్ నవంబర్ 7)

కరీంనగర్ ఉజ్వల పార్కుకు దివంగత నేత, తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే వెలిచాల జగపతిరావు పేరు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి సరిల్లా రతన్ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గండి రాజేశ్వరరావు పలువురు నాయకులు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా కరీంనగర్ నగర పరిధిలో జగపతిరావు విగ్రహం ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలాన్ని కేటాయించాలని కోరారు.
జగపతిరావు రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేశారని, పేదల సంక్షేమం కోసం



నిరంతరం పరితపించారని పేర్కొన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా లిమిట్స్‌లోని ఏ ప్రదేశంలోనైనా విగ్రహం ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ ఎమ్మెల్యేగా జగపతిరావు పనిచేసిన కాలంలో దిగువ మానేర్ డ్యామ్ పక్కన ఒక ఉజ్వల పార్కును ఏర్పాటు చేయించారని చెప్పారు. ఇది కరీంనగర్‌కే ప్రస్తుతం తలమానికంగా నిలుస్తున్నదని తెలిపారు. ప్రజలకు పర్యటకంగా ఎంతో ఉపయోగపడుతుందని, ఉజ్వల పార్కుకు పేరు పెట్టాలని వినతి పత్రంలో కోరారు.
జగపతిరావు 1972 నుంచి 1977 వరకు జగిత్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా, 1978 నుంచి 1984 వరకు ఎమ్మెల్సీగా,. 1989 నుండి 1994 వరకు కరీంనగర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పనిచేశారని తెలిపారు. జగపతిరావు కాంగ్రెస్ పార్టీ చాలా సీనియర్ నేత, డైనమిక్ లీడర్ అని పేర్కొన్నారు. ఆయన అభివృద్ధి చేసిన సంక్షేమ పథకాలకు సంబంధించి కరీంనగర్ ప్రజలు ఆయనను ప్రజాబంధు అని పిలుస్తారనీ తెలిపారు.
కరీంనగర్ ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో జగపతిరావు కరీంనగర్‌లో అడవుల శాతం (%) తక్కువగా ఉన్నందున అతను చాలాసార్లు లోతైన ఆలోచన చేసి కరీంనగర్ ఉజ్వల పార్కు ఏర్పాటుకు శాయశక్తుల కృషి చేశారని తెలిపారు. జగపతిరావుకు మొక్కలు అన్న చెట్లన్న ఎంతో ప్రాణమని, ఆయన ఇంట్లో మొక్కలతో ఒక పెద్ద నందన వనమే ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ప్రజల్లో మంచి పేరును జగపతిరావు పేరును కరీంనగర్ ఉజ్వల పార్కు పెట్టాలని మంత్రిని కాంగ్రెస్ నాయకులు కోరారు.

## ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక డంప్పులు నిల్వ ఉంచడం నేరం ఖానాపూర్ లో ఇసుక డంపుల ను సీజ్ చేసిన నిర్మల్ ఆర్డీవో రత్నం కళ్యాణి

ఖానాపూర్ నియోజకవర్గం,
నవంబర్ 7, (జనసముద్రం న్యూస్):

నిర్మల్ జిల్లా, ఖానాపూర్ నియోజకవర్గంలోని పలు మండలా గ్రామాల్లో ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక నిల్వ ఉంచడం నేరమని నిర్మల్ ఆర్డిఓ రత్నం కళ్యాణి హెచ్చరించారు. గురువారం ఖానాపూర్ కేంద్రం చివర ఉన్న రింగన్ వాగు వద్ద నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ఆ స్థలాన్ని సందర్శించారు. ఖానాపూర్ కేంద్రం అక్రమంగా నిలువ ఇచ్చిన డబ్బులను సిజ్ చేసి మున్సిపల్ అధికారులకు అప్పగించినట్లు ఆర్డిఓ రత్నం కళ్యాణి వెల్లడించారు. ఖానాపూర్ నియోజకవర్గం, పలు మండలాల గ్రామాలలో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా



ఇసుక ఉన్నట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికైనా అటవీ రెవెన్యూ ప్రభుత్వ భూముల వాగులు వంకలు తదితర ప్రాంతాలలో ఇసుక తీయకూడదని ఇసుకను అక్రమంగా తరలించే అక్రమ దారులకు తెలియజేశారు. నిర్మల్ జిల్లా, ఖానాపూర్ నియోజకవర్గం, పలు మండల గ్రామాలలో ఇసుక నిలువ ఉంచకూడదని ఒకవేళ ఇసుక డంప్పులుగా ఉన్నట్లయితే ప్రభుత్వ అనుమతి తప్పనిసరిగా ఇసుక యజమానుదారులు తీసుకోవాలని ఆర్డిఓ ఆదేశించారు. ఇసుకను అక్రమంగా అటవీ, రెవెన్యూ, వాగులు ద్వారా తరలించడం వల్ల గ్రామాలను బావులలో, భూగర్భ జలాలు అడుగంటి పోతాయని ఆర్డిఓ అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టీకి సిపిఐ వినతి

**-ఆర్టిసీ బస్టాండ్ ను మార్కెట్ కమిటీకి మార్చాలి.**

**-చిరువ్యాపారులకు స్థలాలు ఇవ్వాలి.**

**-బోనకల్ కేంద్రంలో మౌళిక వసతులు, అభివృద్ధి పనులు చేపట్టాలి.**

బోనకల్, మధిర నియోజకవర్గం,
ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, నవంబర్ 7:

గురువారం మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనుల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టివిక్రమార్కకు సిపిఐ బృందం కలసి వినతి పత్రాన్ని అందజేశారు. మండల కేంద్రం నుంచి ఆళ్లపాడు రోడ్డు వైపుకు, జగ్గయ్యపేట రోడ్డు వైపుకు, రావినూతల రోడ్డు వైపు ఖమ్మం రోడ్డు వైపుకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. బోనకల్ ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ శిథిలావస్థ కు చేరి నిరూపయోగంగా మారిందని, దీనిని ఖమ్మం రోడ్డులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలంలోకి



మార్చేందుకు, మార్కెట్ కమిటీ స్థలాన్ని ఆర్టిసి బస్టాండ్ మార్చేందుకు కృషి చేయాలని, నిధులు మంజూరు చేయాలని కోరారు. ఆర్వోబి బ్రిడ్జి కింద చిరువ్యాపారం చేసుకునే వారికి గత ప్రభుత్వం ప్రత్యామ్నాయ స్థలాలు చూపకుండా వందల మందిని ఖాళీ చేసిందని, కొంతమంది అద్దెకు తీసుకుని వ్యాపారం చేసుకునే స్థోమత లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.
వీరికి మార్చిన ఆర్టిసీ లో స్థలాలు ఇచ్చి చిరువ్యాపారం చేసుకునేలా కృషి చేయాలని కోరారు. బోనకల్ గ్రామ పంచాయతీ రింగ్ ఏర్పాటు చేయాలనికోరారు. ఒకే ఇంటిలో 3, 4 కుటుంబాలు జీవిస్తున్నాయని, అటువంటి వారికి స్వంత స్థలం లేకపోయిన ఇంటిపైన నిర్మాణం చేసుకునేలా సడలింపు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇంటిని, ఇంటిపై మొదటి అంతస్తు నిర్మించే అవకాశం ఇవ్వాలని కోరారు. ఇటీవల మండలంలో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక మృతి చెందిన ఆటోకార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. చిరునోముల, బోనకల్ వైపు నుంచి రైల్వే స్టేషన్ సిమెంట్ రోడ్డు నిర్మించేందుకు కృషి చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, సిపిఐ నాయకులు గుంపుల జయరాజు, కొంగర భాస్కరరావు, యంగల గిరి తదితరులు పాల్గొన్నారు.

## 2024 సం. నకు ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డుకు నామినేషన్ల ఆహ్వానం బిబికరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి..

జనసముద్రం న్యూస్:(నవంబర్ 7)హుజురాబాద్.

ప్రజాస్వామ్యంలో ఓటు విలువ,ఓటు హక్కు వినియోగించుకోవడం పై 2024 సంవత్సరంలో ఓటర్లకు అవగాహన పెంపొందించి చైతన్య పరచడానికి కృషి చేసిన ఉత్తమ ప్రచారానికి సంబంధించి, భారత ఎన్నికల సంఘం మీడియా అవార్డులను ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. మీడియా హౌస్ ల నుంచి 2024 సం.నకు ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డుకు నామినేషన్లను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.ఈ అవార్డులు నాలుగు విభాగాల్లో ఉన్నాయని,ప్రింట్ మీడియా,టెలివిజన్,రేడియో, ఆన్‌లైన్ సోషల్ మీడియాకు ఒక్కొక్కటి చొప్పున ఇవ్వనున్నట్లుతెలిపారు.ఓటరుహక్కులపై అవగాహన పెంపొందించడం,ఎలక్షన్ టెక్నాలజీ అంశాలను ప్రచారం చేయడం వంటి అంశాల్లో ప్రాముఖ్యతను చూపిన మీడియా సంస్థలను గుర్తించడం
ఈ అవార్డుల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.
ఈ అవార్డులను జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా,2025జనవరి25న అందజేయనున్నట్లు తెలిపారు.ప్రచార నాణ్యత, ఖచ్చితత్వం,ప్రజా పరిజ్ఞానం, ఓటర్లకు సరైన సమాచారాన్ని అందించడం,ప్రత్యేక కథనాలు, చర్చలు వంటి అంశాల ఆధారంగా ఈ అవార్డులను నిర్ణయిస్తారని, ప్రతి విభాగంలో పాల్గొనే సంస్థలు తమ ప్రచారం యొక్క సారాంశం, ప్రచురణ లేదా ప్రసారం యొక్క వార్త ఇతర సంబంధిత ప్రచార కార్యకలాపాలతో సహా నిజ ప్రతులను సమర్పించాల్సి ఉంటుందని



తెలిపారు.డిసెంబర్ 10-2024 లోగా తమ సిఫార్సును రాజేష్ కుమార్ సింగ్,అండర్ సెక్రటరీ (కమ్యూనికేషన్),ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా,నిర్వచన్ సదన్,అశోక రోడ్,న్యూ ఢిల్లీ...110001 చిరునామాకు పంపాలని పేర్కొన్నారు.
ఈమెయిల్‌లో media-division@eci.gov.in కు పంపవచ్చని,హిందీ లేదా ఇంగ్లీష్ కాకుండా ఇతర భాషలలో ఉన్నట్లైతే ఆంగ్ల అనువాదం కూడా జతపరచాలని తెలిపారు.ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐ) ప్రకటించిన 2024 ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డుకు గాను క్రింద చూపిన నిబంధనలు, షరతులు వర్తిస్తాయని తెలిపారు. ప్రింట్ మీడియా,టెలివిజన్, రేడియో,ఆన్‌లైన్/సోషల్ మీడియా విభాగాల్లో అవార్డులు అందిస్తారన్నారు.ప్రతి విభాగంలో ఉన్నత ప్రమాణాలు తీసుకున్న ప్రసార సమయం,సామర్థ్యం, ప్రజలపై చూపిన ప్రభావం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటారని తెలిపారు.ప్రింట్ మీడియా ప్రచురించిన వ్యాసాల సంఖ్య,ఆర్టికల్స్ ప్రచురించిన ప్రింట్ ఏరియా స్క్వేర్ సెంటిమీటర్లు, పాఠకులలో అవగాహన కల్పించేందుకు చేసిన కార్యక్రమాల సమాచారాన్ని పీడీఎఫ్ సాఫ్ట్ కాపీ/వెబ్ అడ్రస్ లింక్/ఫుల్ సైజ్ ఫోటో కాపీ/ న్యూస్ పేపర్ ప్రింట్ కాఫీ/ఆర్టికల్స్ సమర్పించాలని తెలిపారు.
టెలివిజన్,రేడియో ఎంట్రిలకు ప్రసారమైన కార్యక్రమం వ్యవధి,ఫ్రీక్వెన్సీ,మొత్తం ప్రసార సమయం వివరాలను సీడీ,డీవీడీ, లేదా పెన్ డ్రైవ్ ద్వారా సమర్పించాలని తెలిపారు. ఆన్‌లైన్/సోషల్ మీడియా పోస్ట్‌లు, బ్లాగ్‌లు,ట్వీట్‌లు లేదా ఇతర సోషల్ మీడియా ప్రచారాల సమీక్షను,మరియు వాటి ప్రభావం వివరాలతో పీడీఎఫ్ సాఫ్ట్ కాపీ/వెబ్ అడ్రస్ లింక్/ ఆన్ లైన్ యాక్టివిటీ వివరాలు సమర్పించాలని సూచించారు. 2024 సంవత్సరం లోనే ప్రసారం, ప్రచురణ లేదా ఆన్‌లైన్‌లో పోస్టు చేయబడాలని,ఇతర భాషలలో సమర్పించినట్లైతే ఆంగ్ల అనువాదం తప్పనిసరి అని తెలిపారు.ప్రతి ఎంట్రీ కి సంస్థ పేరు,చిరునామా,టెలిఫోన్,ఫ్యాక్స్ నంబర్లు,ఈమెయిల్,తదితర పూర్తి వివరాలతో 10 డిసెంబర్ 2024 లోగా పంపాలని పేర్కొన్నారు.ప్రతి ఎంట్రీని ప్రచారం నాణ్యత,సరికొత్త ప్రచార పద్ధతులు,ప్రజలపై సాధించిన ప్రభావం వంటి అంశాల ఆధారంగా ఆమోదిస్తారని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం- రైతు ప్రభుత్వం ఎమ్మెల్యే భూక్యా మురళీ నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 7

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలో మార్కెట్ కమిటి పాలకవర్గం ప్రమాణస్వీకారం మహోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్యా మురళీ నాయక్ మరియు డిసిసి అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి

మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో తొర్రూర్ పట్టణంలో తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు మార్కెట్ కమిటి పాలకవర్గం ప్రమాణస్వీకారం మహోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్యా మురళీ నాయక్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు డిసిసి అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి ఎంపీ బలరాం నాయక్ స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ వరంగల్ ఎంపీ కావ్య . పాల్గొన్నారు

తొర్రూర్వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమంలో కొత్తగా నియమితులైన సభ్యులకు మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ శు భాకాంక్షలు తెలుపుతు ప్రశంసించారు...

ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తోంది. రైతులకు మద్దతు ధరలతో పాటు అనేక సంక్షేమ పథకాలు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వారి జీవిత స్థాయిని మెరుగుపరుస్తోంది," అని కొనియాడారు.

మార్కెట్ కమిటీ కొత్త సభ్యులు కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా రైతులకు సేవలు అందించేందుకు నిబద్ధతతో ఉండాలని ఆయన సూచించారు. రైతు సంక్షేమం, మార్కెట్ సదుపాయాల అభివృద్ధి విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అనువైన మార్గం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లా నాయకులు డిసిసి ఉపాధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మండల నాయకులు మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు మాజీ వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మార్కెట్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

# నేడు సీఎం రేవంత్ రెడ్డి మూసిపాదయాత్ర జయప్రదం చేయండి

**- మూసి పాదయాత్రకు పెద్ద ఎత్తున రైతులు కాంగ్రెస్ నాయకులు తరలి రండి...**
**- జిల్లా కాంగ్రెస్ నాయకురాలు భువనగిరి నియోజకవర్గం కుంభం కీర్తి రెడ్డి**



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:

నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల పేదల మైనార్టీల ఆశాజ్యోతి రాష్ట్ర అభివృద్ధి ప్రదాత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా తెలంగాణ ప్రజల ఇలవేల్పు అయినా శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి సందర్శనార్థం నేడు యాదాద్రి జిల్లాకు రానున్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాకతో అన్ని ప్రభుత్వ అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా మూసి ప్రక్షాళన నిర్ణయం తీసుకున్న మూసి సుందరీకరణ లో భాగంగా భువనగిరి మండలంలోని మూసి పరివాహక ప్రాంతాలలోని గ్రామాలలో రైతులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి భారీ పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి తో మాట్లాడుతూ ముందుగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి తొలిసారిగా భువనగిరి నియోజకవర్గం లో ప్రజా సమస్యలపై పాదయాత్ర చేయడం ఈ ప్రాంత అభివృద్ధి మరింత వేగంగా జరుగనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆలోచన విధానాలు దేశ ప్రజల సామాజిక అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని

అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు ప్రజా సంక్షేమ కొరకు ఆరు గ్యారెంటీ పథకాలను ప్రభుత్వం దిశలవారీగా అమలు చేసిందని అన్నారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కుల గణన దేశంలోనే మోడల్ తెలంగాణగా మారనున్నదని తెలిపారు. ఆరు దశాబ్దాల పైగా మూసి పరివాహ ప్రాంతంలోని రైతులు ప్రజలు మూసి కాలుష్యంతో భూమి నీరు వాయువు కలుషితమై ఈ ప్రాంత ప్రజలు దుర్భర పరిస్థితిని అనుభవిస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సుందరీ కరణ చేయడం ద్వారా ఈ ప్రాంతము దేశంలోనే నెంబర్ వన్ గా అభివృద్ధి చెందనున్నదని మూసి సుందర్ సుందరి కరణ ప్రాజెక్టుకు చేస్తున్న కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ఈ ప్రాంత ప్రజల తరపున కృతజ్ఞతలు

తెలిపారు. నేడు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనే పాదయాత్రకు తెలంగాణ నలుమూలల నుండి వేలాదిమంది రైతులు కార్యకర్తలు నాయకులు పాల్గొని విజయవంతం చేయనున్నట్లు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాచేలా ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుంది -జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి





యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.07)

జనసముద్రం న్యూస్ బొమ్మలరామారం మండలం మరియాల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి సందర్శించడం జరిగింది.వడ్లు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడుతున్న బాధలను కొనుగోలు వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది.

మరియాల గ్రామంలో గత నెలన్నర నుండీ వడ్ల కొనుగోలు సెంటర్ లోనే తమ ధాన్యం ఎండకు వానకు తడుస్తూ మొలకెత్తి నా పటించుకొని నాథుడు లేక వడ్ల కొనుగోలు సెంటర్ లో కాంటా ప్రారంభం కాక రైతులు తమ వడ్ల దగ్గర చిన్న పిల్లల్తో అక్కడే కాపలాగా ఉంటూ రైతులు దయనీయ పరిస్థితిని చూస్తు రైతుల సమస్యలను గాలికి వదిలేసి కాంగ్రెస్ ప్రభుత్వం షికార్లు తిరుగుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్టుగా దొడ్డు వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం లేదని రైతు కూలీలకు నెలకు 1200 రూపాయలు ఇవ్వడం లేదని తేమ పేరుతో రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా నెల 15 రోజులుగా రైతులను వడ్లు కొనుగోలు కేంద్రాలు పడిగాపులు కాచేలా ప్రభుత్వం అన్నదాతలను నానా విధాలుగా ఇబ్బందులకు గురిచేస్తుంది.రైతులకు ఇబ్బందులు తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయనైనది.మరియు సీసీఐ నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం పత్తి రైతులను కౌలు రైతులను సమయానుకూలంగా పత్తి కొనుగోలు చేయకుండా వివిధ కారణాలతో రైతులపైగాచేలా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ రోజుల తరబడి రైతులు చలిలో వేచి ఉండేలా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను గుసగుచ్చుతుందని ఇకనైనా రైతులకు వివిధ సమస్యలపై న్యాయం చేయకపోతే రానున్న రోజుల్లో బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# మూసి ప్రక్షాళనలో మొదటి అడుగు మూసి పునర్జీవ యాత్రలో వేల సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయండి

**-ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**
**- మూసి పునర్జీవయాత్ర ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**





యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.07,
నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ వలిగొండ మండలం సంగెం గ్రామ సమీపంలో మూసిప్రక్షాళనకు మొదటి అడుగు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా మూసి పరివాహక ప్రాంతంలో రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న మూసి పునర్జీవ యాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు.

ఈ మేరకు సంగెం సమీపంలో ఉన్నటువంటి భీమ లింగం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించే ప్రాంతాన్ని,అక్కడ జరిగే ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరిశీలించారు.రేపు ఎనిమిదోవ తేదీ శుక్రవారం ఉదయం 11:00 గంటలకు మూసి ప్రక్షాళనలో మొదటి అడుగులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మూసి పునర్జీవ యాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ మేరకు తెలంగాణ రాష్ట్రం నుండి ఆలేరు నియోజకవర్గం నుండి వేల సంఖ్యలో ఈ యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు.

# రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలకు రాజోలు విద్యార్థులు ఎంపిక



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 07

మహబూబాబాద్ జిల్లా కురివి మండలం హైదరాబాద్ లోని కొంపెల్లి సన్ ఫ్లవర్ వేదిక్ పాఠశాలలో ఈనెల 9, 10 న జరిగే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ 14 సంవత్సరాల బాలబాలికల బాస్కెట్ బాల్ పోటీలకు జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాల రాజోలు విద్యార్థులు జర్పుల లక్షిత, రాకేష్లుఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అల్లి రవికుమార్ తెలిపారు.

ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎంపికైన విద్యార్థిని విద్యార్థులు మరియు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కాశీనాథ్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, దామోదర్, మోహన్, సురేష్, బీకు, రవికుమార్, రాజేశ్వరి, కిషన్, వసంత, భవాని, సతీష్, కిరణ్, ప్రకాష్, ప్రభాకర్, శ్రీదేవి తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# తొర్రూరు వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న మానుకోట ఎంపీ పోరిక బలరాం నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 7

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం లో తొర్రూరు పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పాల్గొన్న మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డి,పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సి రెడ్డి,ఫైనాన్స్ కమీషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,వరంగల్ ఎంపీ కడియం కావ్య,ఎమ్మెల్యేలు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్,డాక్టర్భూక్యామురళి నాయక్, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డి మరియు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు...

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే డా.భూక్యా మురళి నాయక్ దంపతులు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 7

మహబూబాబాద్ పట్టణ పరిధిలో ఆరేంద్ర వెంకటేశ్వర్లు (చారి) – విజయలక్ష్మీ కుమారుడి వివాహానికి హాజరైన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా " భూక్యా మురళీ నాయక్ మరియు డిసిసి అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి , మాజీ మున్సిపల్చైర్పర్సన్ ఉమా మురళి నాయక్ పాల్గొన్నారు మహబూబాబాద్ పట్టణంలో నందన గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరేంద్ర వెంకటేశ్వర్లు (చారి) – విజయలక్ష్మీల కుమారుడు శ్రీకాంత్– శ్రీలత వివాహానికి హాజరైన నూతన నవ వధూవరులను ఆశీర్వదించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్యా మురళీ నాయక్ డిసిసి అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ ఉమా మురళీ నాయక్...

## తీన్మార్ మల్లన్న బీసీలను మభ్యపెడుతూ కొత్త దుకాణం తెరిచాడు
## గూడూరు నిఖిల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ కోఆర్డినేటర్




యాదాద్రి భువనగిరి జిల్లా
నవంబర్.7,జనసముద్రం న్యూస్
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

భువనగిరికి చెందిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ కోఆర్డినేటర్ గూడూరు నిఖిల్ రెడ్డి సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న జాగ్రత్త అంటూ హెచ్చరించారు.తీన్మార్ మల్లన్న వాడు వీడు అంటూ సంబోధించడం సరైనది కాదని,తీర్మార్ మల్లన్నను నమ్మకండి అంటూ బీసీలకు హితువు పలికాడు.రోజుకు ఒక దుకాణం పెట్టే తీర్మార్ మల్లన్న బీసీలను మభ్యపెడుతూ కొత్త దుకాణం తెరిచాడని,త్వరలో ఈ దుకాణం కూడా ఎత్తేస్తాడు.మా నాయకులకు కూడా చెప్తా మల్లన్న నాగుపాము లాంటివాడు ఎప్పుడు కాటేస్తాడో తెలియదు అనీ,బీసీలు తస్మాత్ జాగ్రత్త అని నిఖిల్ రెడ్డి అన్నారు.

# బోరు మోటర్ స్టార్టర్ ఏర్పాటు



జనసముద్రం న్యూస్ భీమారం:

భీమారం మండలంలోని కొత్త పెల్లి గ్రామ పంచాయతీలో నీ రెండో వార్డులో బోరు మోటర్ కు స్టార్టర్ చెడిపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్థానిక కాంగ్రెస్ నాయకులు అశోక్ సందీప్ కొత్తపల్లి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులుగుండు తిరుపతి దృష్టికి తీసుకుపోవడంతో వెంటనే నూతన స్టార్టర్ బాక్స్ కేబుల్ వైర్ ను వారికి సొంత డబ్బులతో అందజేయడం జరిగింది వెంటనే స్పందించి గ్రామస్తుల సమస్యను పరిష్కరించినందుకు గ్రామస్తులు గుండు తిరుపతి పోడేటి రవి మోహన్ రెడ్డి బండం శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పొట్టోల శ్యామ్ గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.07,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం బట్టుగూడెం గ్రామానికిచెందినగంగాదేవిచంద్రకళ– నరసింహయాదవ్ ల కుమారుడు గంగాదేవి సాయికుమార్ యాదవ్ – పూజల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్.ఈ కార్యక్రమంలో నాయకులు రామసాని నివాస్ రెడ్డి,బక్కన్నగారి దేవదాస్,పంజాల శ్రీనివాస్ గౌడ్,నాగరాజు,ఉప్పలంచి శ్రీకాంత్,కొలను నిఖిల్ రెడ్డి,పంజాల సదానంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram